నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 20 సెప్టెంబరు 2024 పేజీలు 8

# ఉచిత ఇసుకను పారదర్శకంగా సరఫరా చేయాలి

## ప్రత్యేక వెబ్‌సైట్‌లో ఇసుకను బుక్ చేసుకోవాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు సిఎం చంద్రబాబు ఆదేశం




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలకు ఉచిత ఇసుకను పారదర్శకంగా సరఫరా చేయడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత ఇసుక పాలసీ విధానంలో ప్రజలు ఉచితంగా ఇసుకను బుక్ చేసుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక వెబ్‌సైట్‌ను గురువారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వర్చువల్‌గా మిగతా 3లో

# మనోధైర్యంతో 'గొట్టిపాటి' ముందడుగు

ప్రకాశం జిల్లా వెలుగుల్లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెరగని ముద్ర వేస్తున్నారు. టిడిపిని వీడాలని వైసీపీలో అదిరించినా బెదిరించినా ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టినా ఇచ్చిన మాటకు కట్టుబడి మొక్కవోని ధైర్యంతో అరాచకపాలనకు ఎదురొడ్డి నిలిచి కార్యకర్తలకు నేనున్నానంటూ కొండంత అండగా నిలిచిన నేత గొట్టిపాటి బుజ్జి.. ఆయనే గొట్టిపాటి రవికుమార్. చంద్రబాబు అభయంతో అరాచక దౌర్జన్య పాలనకు వ్యతిరేకంగా ఐదేళ్లు నిలబడి ప్రకాశం జిల్లాలో మచ్చలేని నేతగా రవన్న పేరు ప్రఖ్యాతలు సంపాదించారు.

- 'ప్రకాశం' వెలుగులో గొట్టిపాటి చెరగని ముద్ర
- తనదైనశైలిలో వంద రోజుల పాలన సక్సెస్
- గత ఐదేళ్లు అనేక ఇబ్బందులు, ఆర్థిక మూలాలపై కాటు
- కార్యకర్తల బలం బలగం రవన్న మచ్చలేని నేతగా గొట్టిపాటి రవికుమార్
- ఆర్థిక మూలలపై దెబ్బకొట్టినా పసుపుజెండాను విడవని వైనం
- అధికారంలో ఉన్నా నిరాడంబరంగానే గొట్టిపాటి
- సేవలను గుర్తించి మంత్రి పదవి కట్టబెట్టిన సీఎం చంద్రబాబు నాయుడు
- 2019లో టిడిపి నుంచి వైసీపీ గూటికి కరణం
- మా కుటుంబ పార్టీ అని చెప్పుకుని పార్టీ మారిన బాలినేని శ్రీనివాసరెడ్డి
- ప్రకాశం జిల్లాలో గొట్టిపాటికి జన నీరాజనాలు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

మా పార్టీ మా ఇంటి పార్టీ అని గొప్పలు చెప్పుకున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ వైసిపి సభ్యత్వానికి రాజీనామా చేశారు. సుదీర్ఘకాలంగా తెలుగు దేశం పార్టీలో కొనసాగిన అద్దంకి మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం, దర్శి మాజీ ఎమ్మెల్యే శిద్దా రాఘవరావులు టిడిపిని వీడి వైసీపీలో చేరారు. 2017లో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నాటి నుంచి నేటి వరకు ప్రజల మధ్యలో ఉంటూ శభాష్ అనిపించుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి



రాకపోవడంతో గొట్టిపాటి రవికుమార్ వ్యాపారాలను ఆర్థిక మూలాలపై నాటి జగన్ ప్రభుత్వం కోలుకోలేని దెబ్బకొట్టారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ తట్టుకొని నిలబడి వైసీపీ ప్రభుత్వ మిగతా 3లో

# కూటమిలో కుంపటి!!

## బాలినేని రాజీనామాతో రంజుగా ఒంగోలు రాజకీయం

## పవన్‌కల్యాణ్‌ను కలసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

## త్వరలో జనసేన పార్టీలోకి వస్తున్నట్లు వెల్లడి

## బాలినేని రాకను వ్యతిరేకిస్తున్న కొందరు జనసేన నేతలు

## జీర్ణించుకోలేకపోతున్న ఒంగోలు టిడిపి శ్రేణులు

## కూటమితో కలిసి బాలినేని ప్రయాణం సజావుగా సాగేనా?

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కూటమిలో కుంపటి రాజుకుంటుంది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి రాజీనామాతో ఒంగోలు రాజకీయం రంజుగా మారింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను బాలినేని కలవడంతో కూటమి నేతలను కలవరపరిచింది. త్వరలో జనసేన పార్టీలోకి చేరుతానని బాలినేని ప్రకటన కూటమి నేతల్లో అసంతృప్తి జ్వాలలను రగిలించింది. ఒంగోలుతో పాటు ప్రకాశం జిల్లా రాజకీయాలను సుదీర్ఘకాలం శాసించిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన పార్టీలోకి రావడాన్ని కొంతమంది జనసైనికులు వ్యతిరేకిస్తున్నారు. ఇక తెలుగుదేశం పార్టీ శ్రేణులు మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. బాలినేని ఏ పార్టీలో ఉన్నా ప్రత్యర్థి తెలుగుదేశం పార్టీతో మొదటి నుంచి ఢీ అంటే ఢీ అన్నట్లు రాజకీయ వైరం సాగుతూ వచ్చింది. ఎన్నికల సమయంలో అయితే హోరాహోరీగా టిడిపి, వైసిపి మధ్య కొట్లాటలు, గొడవలు





పరిపాటిగా మారాయి. ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్న విషయాలు అందరికి తెలిసిందే. ప్రస్తుత ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల, బాలినేని మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి. అలాంటి సమయంలో బాలినేని వైసిపిని వీడి కూటమిలో భాగంగా ఉన్న జనసేనలోకి రావడంపై తెలుగు తమ్ముళ్ళు అంతర్మథనంలో పడ్డారు.

**జీర్ణించుకోలేకపోతున్నాం : కొఠారి నాగేశ్వరరావు, నగర అధ్యక్షులు**

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కూటమిలో ఉన్న జనసేన పార్టీలోకి రావడాన్ని మేము జీర్ణించుకోలేకపోతున్నామని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మిగతా 3లో

# ప్రజాభిప్రాయ సేకరణతో స్వర్ణాంధ్ర ప్రణాళిక ఉండాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అధికారులు ప్రణాళికలు రూపొందించి చిత్తశుద్ధితో పని చేయాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్ ప్రసాద్ తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర రాజధాని నుంచి గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్‌లు హాజరయ్యారు. స్వర్ణాంధ్ర జిల్లా విజన్ ప్లాన్ అక్టోబర్ 15 నాటికి రూపొందించాలని తెలిపారు. ఈనెల 30లోగా మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని ఆదేశించారు. ఇదే క్రమంలో స్వర్ణాంధ్ర కొరకు రానున్న ఐదేళ్లకు వార్షిక ప్రణాళిక మిగతా 3లో

# నేడు జిల్లాలో 'ఇది మంచి ప్రభుత్వం'

## నాగులప్పలపాడు మండలంలో పర్యటించనున్న సీఎం

## ఆకస్మికంగా జిల్లా పర్యటన ఖరారైనట్లు అధికారుల వెల్లడి



# ఓల్డ్ మద్రాస్ రోడ్డును అభివృద్ధి చేయండి



## ఆర్అండ్‌బి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని కలసిన ఎమ్మెల్యే ఏలూరి

## ఈ మార్గంతో పర్చూరు, ఇంకొల్లు ప్రాంతాల అభివృద్ధికి దోహదం

## అన్నదాతలకు ఎంతో ఉపయుక్తమని వివరించిన ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: ఓల్డ్ మద్రాస్ (గుంటూరు ఒంగోలు వయా పత్తిపాడు) రోడ్డును జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని ఆర్అండ్‌బి శాఖా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు. ఈ మేరకు గురువారం సెక్రటేరియట్ లోని ఆర్అండ్‌బి మంత్రి పేసిలో కలిశారు. గుంటూరు-ఒంగోలు వయా పత్తిపాడు రోడ్డు అభివృద్ధితో ఈ ప్రాంత రూపురేఖలు మారుతాయన్నారు. ఉమ్మడి గుంటూరు ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి వివరించారు. ఓల్డ్ మద్రాస్ రోడ్డు అభివృద్ధి చేయడంతో ఒంగోలు- గుంటూరు రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు. ఈ రహదారి అభివృద్ధి వల్ల ఒంగోలుకు గుంటూరు త్వరితగతన గమ్యస్థానానికి చేరే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఓల్డ్ మద్రాస్ రోడ్డు అభివృద్ధి చెందితే రహదారి ప్రాంతంతోపాటు,తీర ప్రాంత గ్రామాలకు రవాణా వ్యవస్థ సులభతరం అవుతుందని, దీంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ప్రస్తుతం ఉన్న నేషనల్ హైవేపై వాహనాల రద్దీ మిగతా 3లో

## రత్నా చారిటబుల్ ట్రస్ట్ నిత్యవసర సరుకులు పంపిణీ




బాపట్ల, మేజర్‌న్యూస్: సాల్వేషన్ ఆర్మీ భారతదేశంలో ప్రవేశించి 142 సంవత్సరాలైన సందర్భంగా రత్నాచారి ట బుల్ ట్రస్ట్ నూతనంగా స్థాపించి బాపట్ల మండలం తూర్పు పిన్ని బోయిన వారి పాలెం ఎస్టీ కాలనీ నివాసుల కు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో రత్న చారిటబు ల్ ట్రస్ట్ చైర్మన్ కోపూరి రత్న ప్రసాద్, బిఎస్పీ నాయ కు లు కాగిత కోటేశ్వరరావు, తురిమెళ్ల అమ్మేశ్వరరావు, గుదే రాజా రావు, జోసెఫ్, రక్షణ సైన్యం అంబేద్కర్ నగర్ సేవ కు లు మేజర్ దార డేవిడ్ దంపతులు సంఘస్తులు పాల్గొ న్నారు.

## పెద్ది బ్రదర్స్ వినాయక చవితి ఉత్సవాల్లో ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్డులో పెద్ది సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో 19 సంవత్స రాలు ముగించుకుని 20వ సంవత్సరంలో అడుగు పెట్టి ఘనంగా గణేష్ ఉత్సవ కార్యక్రమాలు ఏర్పాటు చేయగా గురువారం నిమర్జనం సందర్భంగా ఆ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్య క్రమం ప్రారంబించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వ యకర్త నామన వెంకట శివన్నారాయణ, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల వ్యక్తిగత పరిశుభ్రతపై ఆరోగ్య సదస్సు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 1 వరకు జరుగుతున్న స్వచ్ఛత హీ సేవ 2024 షెడ్యూల్లో భాగంగా 3వ రోజు మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో 19-09-2024 న బాపట్ల పురపాలక సంఘ కార్యాలయము నందు పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత, ప్రధమ చికిత్స గురించి హెల్త్ ఆఫీసర్ మౌనిక అవగాహన కల్పించారు.ఈ కార్య క్రమం నందు తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ఏఈ ఉమామహేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ రాణి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, సచి వాలయ శానిటేషన్ సెక్రటరీలు, కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సలగలకు జన్మదిన శుభాకాంక్షలు - జనసేన సమన్వయకర్త



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు ని ఆత్మీ యంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ న్నారాయణ, జనసేన నాయకులు.

# ఘనంగా పౌర్ణమి సామూహిక హారతులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భాద్రపద శుద్ధ పౌర్ణమి ని పురస్క రించుకొని సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో 17,18 తేదీలలో దేవాలయాల్లో ఘనంగా పౌర్ణమి సామూహిక హారతులు నిర్వహించినట్లు జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు తెలియజేశారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ పూర్వం నుండి కూడా పౌర్ణమికి హిందూ ధర్మంలో ప్రత్యేక ప్రాధాన్యత ఉన్నదని,పౌర్ణమి ధ్యానం,పౌర్ణమి సామూహిక హారతి వల్ల దృష్టి దోషాలు తొలగి శుభాలు కలుగుతాయని,కర్పూరాన్ని తగు రీతిలో వెలిగించటం ద్వారా సైన్స్ పరంగా కూడా కనులు నాసికా రంధ్రాలు ఊపిరితిత్తులు శుభ్రపడతా య న్నారు. వాతావర ణంలో చెడు క్రిములు చనిపోయి, ఆక్సిజన్ శాతం పెరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారక్ లు చింతల మురళీకృష్ణ,అక్కల సుబ్బారెడ్డి, దండుప్రోలు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత సేవా కార్యక్రమం




బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాల యం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశా లలో స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు స్థానిక కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ఉద్యానవనంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ విమల బీర, డాక్టర్ బ్లెస్సీ సాగర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ స్వయంగా ఉద్యానవనానికి విచ్చేసి ఎన్ఎస్ఎస్ వాల ంటీర్లను సమాజ సేవ పట్ల ప్రేరేపించారు. ఉద్యానవనం యొక్క పర్యావరణా న్ని మెరుగుపరచడం నివాసితులలో పౌర బాధ్యతను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యం కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేతి తొడుగులు, చెత్త సంచులు, తోటపని పని ముట్లతో ఉదయాన్నే కళాశాల నుం డి ర్యాలీగా ఉద్యాన వనం చేరుకుని, ఉద్యానవనం ను శుభ్రపరచడం, బహిరం గ ప్రదేశాలను శుభ్రపరచడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తూ రోజంతా ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ పదార్థాలను, చెత్తను సేకరించారు, పెరిగిన గడ్డి మొ క్కలు తొలగించారు, ఎన్ఎస్ఎస్ వాలం టీర్ల కృషికి స్థానికు లు అభినందనలు తెలిపారు. మా ఉద్యానవనంని మెరుగు పరచడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చొరవ తీసుకోవడం చాలా అద్భుతంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ గౌతమి అసిస్టెంట్ ప్రొఫె సర్, వ్యాయామ ఉపా ధ్యాయులు డాక్టర్ ఫణీంద్ర కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలకు ఐరన్ సెల్ఫ్ బహుకరణ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పాఠశాల సైన్స్ ల్యాబ్ కు అవస రమైన ఐరన్ సెల్ఫ్ ను పాఠశాల ఉపాధ్యాయులు శివ రామకృష్ణ బహుకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే అరుణకుమారి తెలిపారు.గురువారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూభట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన యువ శాస్త్ర ఉపా ధ్యాయులు కె శివరామకృష్ణ ఈనెల 30న పదవీ విరమణ చేయు సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రయో గశాలకు జీవ శాస్త్ర నమూనాలను భద్రపరిచేందుకు వీలుగా ఉపయోగపడే రూ 10 వేల విలువ కలిగిన ఇనుప అలమ రాను పాఠశాలకు ఇవ్వటం జరిగిందని ఆమె పేర్కొన్నారు. అలమరాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ కుమారి చేతుల మీదుగా పాఠశాలకు అంకితం చేశారు.ఈ కార్యక్రమంలో వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు వి శ్రీనివాసరావు,రెడ్డి సుధాకర్ రావు, పి. సుబ్బారావు, శివరామకృష్ణ,కే కుటుంబరావు,ఏపీ ఎస్ ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుర్రం మురళి మోహన్ తదిత రులు పాల్గొన్నారు.35 సంవత్సరాల పైబడి సైన్స్ ఉపాధ్యా యులు గా విద్యార్థులను తీర్చిదిద్దటమే కాక(ఇన్స్పైర్) విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులలో జాతీయస్థాయిలో గుర్తింపు పొం దిన కూచిమంచి శివరామకృష్ణ సేవలను ప్రధానోపాధ్యా యు రాలు ఈ సందర్భంగా ప్రశంసించి, శివరామకృష్ణకు జ్ఞాపికను అందించారు.శివరామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

# స్వామివారి లడ్డును అపవిత్రం చేసిన వారిని అరెస్టు చేయాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తిరుమల లడ్డూ ప్రసాదంలో ఆవు నెయ్యి కి బదులుగా,జంతువుల కొవ్వును కల్తీ చేసిన,అప్పటి జగన్ ప్రభుత్వంలోని తిరుమల-తిరుపతి దేవస్థానం చైర్మన్,ఈ.ఒ లను వెంటనే అరెస్ట్ చేయాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు సిఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు వ్రాసిన లేఖలో డిమాండ్ చేశారు.గురువారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం లో తిరుమల-తిరుపతి దేవస్థానం సభ్యులు గా సిబిఐ కేసులు లలో ముద్దాయిలు గా ఉన్నవారికి, ఎర్రచం దనం దొంగలకు,క్రిమినల్ కేసులు ఉన్న వారికి,అత్యంత అవినీతి పరులకు అవకాశం ఇచ్చా రన్నారు.శ్రీవారి ఆలయంలో సభ్యు లు గా భక్తులకు అన్యాయం జరి గిందన్నారు.అందువల్లే ఇలాంటి అక్రమాలకు పాల్పడిన అధికా రులపై,బోర్డు మీద చర్యలు తీసు కోవాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.కోట్లాది మంది భక్తులు మనోభావాలను దెబ్బతీసే విధంగా కుట్రలు చేశారని, విచారణ జరిపి దొంగల ను అరెస్ట్ చేయాలి అని విజ్ఞప్తి చేశారు.హిందూ మతం మీద జగన్ అనేక కుట్రలు చేశారని పేర్కొన్నారు.

## చెకుముకి సంబరాల పోస్టర్ ఆవిష్కరణ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: 8 9 10 తరగతిలు చదివే విద్యార్థులకు సైన్స్ ప్రతిభ పాటాలు బయటకు తీసే విధంగా ఈ పరీక్షలుఉంటాయని మండల విద్యాశాఖ అధికారి-2 శేషగోపాలం అన్నారు. గురువారం మండల కేంద్రమైన నిజా ంపట్నం మండల విద్యా వనరుల కార్యాలయంలో జన విజ్ఞాన వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా చుకుముకి సైన్స్ సంబరాలు 2024 సంవత్సరం పోస్టర్లను ఎంఈఓ శేషు గోపాలం ఆవిష్కరించారు. పాఠశాలల స్థాయిలో సెప్టెంబర్ 25 తేదీ మండల స్థాయిలో అక్టోబర్ 1 వ తేదీ జిల్లాస్థాయిలో అక్టోబర్ 27వ తేదీ రాష్ట్రస్థాయిలో నవంబర్ 9 ,10 తేదీలలో జరుగునని ప్రతి విద్యార్థి పాల్గొని మంచి ప్రతిభ చూపాలని ఎంఈఓ కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్య ద ర్శులు దబ్బకూటి హరిబాబు, ప్రసాద్, చంద్రయ్య, మం డల అధ్యక్షులు రాజేష్, కార్యదర్శి గణేష్, ఎం ఆర్ సి సిబ్బం ది, నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యా యుడు శ్రీమన్నారాయణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ది బ్రదర్స్ వినాయక ఉత్సవాల్లో అన్నం సతీష్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గణనాథుల విగ్రహాలను ఏర్పాటు చేసి అనేక రోజులపాటు ప్రత్యేక పూజలు అందించి నిమజ్జనానికి స్వామివారిని తరలిస్తున్న పెద్ది సుబ్రహ్మణ్యం బ్రదర్స్ ను అభినం దిస్తున్నానని మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ రాష్ట్ర నాయకుడు అన్నం సతీష్ ప్రభా కర్ అన్నారు. బాపట్ల పట్టణం చిల్ రోడ్ వద్ద వినాయక చవితి పండుగను పురస్కరిం చుకొని గణనాథులను ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద అన్నం సతీష్ ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశా రు. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కనక తప్పెట్లతో స్వామివారి వద్దకు సతీష్ ప్రభాకర్ కు ఘన స్వాగతం పలికారు.

## మహిళా డాక్టర్స్ సహకారంతో వరద బాధితులకు సాయం



కొల్లూరు,మేజర్‌న్యూస్: మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్క ఆనం దబాబు ఆదేశాల మేరకు గురువారం కొల్లూరు మండల పరిధిలోని తోకల వానిపాలెం, తురకపాలెం, కృష్ణ నగర్ గ్రామాల్లో దుప్పట్లు, టవల్స్ 500 కుటు ంబాలకు పంపిణీ చేశారు. పెమ సాన్ని ఫౌండేషన్,డాక్టర్ శ్రీవిద్య, గుం టూరు పట్టణంలోని మహిళా డాక్టర్స్ సహకా రంతో వరద బాధితులకు సహాయ సహ కారం అందించారు.

## రైలు పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడిన మహిళ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం బృందావనం కాలనీ వద్ద రైలు పట్టాల పై బలవన్మరణానికి పాల్పడిన గుర్తు తెలి యని మహిళ. రైలు పట్టాలపై అడ్డంగా నుంచొని మరి ఆత్మహత్యకు పాల్ప డింది ట్రైన్ డ్రైవర్ అప్రమత్తమై హారం అప్లై చేసినా పట్టించుకోకుండా బలవన్మ రణానికి పాల్పడింది. ట్రాక్ మాన్ ఉద్యోగిని పట్టాలకు గ్రీస్ అప్లై చేస్తూ గూడ్స్ రైలు హారన్ విని తిరిగి చూడగా ఒక మహిళ పట్టాలపై అడ్డం గా నుంచుని ఆత్మహ త్యకు పాల్పడ టం కళ్ళార చూసి కేకలు వేశానని నిమి షాలలో సంఘటన చోటుచేసుకుందని తెలిపి ంది. బృందా వనం కాలనీ నుండి యాదవ పాలెం పట్టాలు దాటి ప్రజలు వెళ్తుంటా రని ఆ క్రమంలోనే ఆమె కూడా పట్టాలు దాటుతుందని అనుకున్నానని తెలిపింది.

# ప్రజాభిప్రాయ సేకరణతో స్వర్ణాంధ్ర ప్రణాళిక ఉండాలి: కలెక్టర్



**మొదటి పేజీ తరువాయి** రూపొందించాలన్నారు. ప్రతి ఏటా లక్ష్యం ఏంటో వార్షిక ప్రణాళికలో పొందుపరుస్తూ డాక్యుమెంటరీ సిద్ధం చేయాలన్నారు. తీర ప్రాంతాలున్న జిల్లాలో మత్స్యసంపద వృద్ధిని ఉటంకిస్తూ ప్రణాళికలు ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. అనం తరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో సమావేశమై మాట్లాడారు. స్వర్ణాంధ్రలో భాగంగా బాపట్ల జిల్లా విజన్‌కు అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. రూపొందించే విజన్ డాక్యుమెంట్‌ను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రణాళికలో ప్రజల సూచనలు, సలహాలను స్వీకరించాలన్నారు. ప్రజా సంబంధమైన వార్షిక ప్రణాళిక ఉండాలని, ప్రజలు భాగస్వాములయ్యేందుకు క్యూఆర్ కోడ్ అందుబాటులోకి తెస్తామన్నారు. రైల్వేస్టేషన్, బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలు, తదితర ముఖ్య సెంటర్లలో క్యూఆర్ కోడ్ ఉంచుతామన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే ప్రజల అభిప్రాయాలను పొందుపరచవచ్చన్నారు. అన్ని కళాశాలలోని విద్యార్థులకు విజన్ డాక్యుమెంట్ అందేలా చూడాలన్నారు. తదుపరి విద్యార్థులకు క్విజ్, వకృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. సాంకేతిక రంగంపై అవగాహన లేని వారి కొరకు అన్ని ఎండీవో కార్యాలయాలలో డ్రాప్ బాక్సులు ఉంచాలన్నారు. ఈనెల 31వ తేదీలోగా గ్రామ, వార్డు సభలు నిర్వహించి మండల స్థాయిలో విజన్ డాక్యుమెంట్ రూపొందించాలన్నారు. అక్టోబర్ 15 నాటికి జిల్లా స్థాయిలో డాక్యుమెంటరీ పూర్తి చేయాలని ఆదేశించారు. బాపట్ల జిల్లాలో తీర ప్రాంతం అభివృద్ధిపై ప్రణాళికలు ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఆక్వా, వ్యవసాయ, పర్యాటక రంగాలపై సమగ్ర ప్రణాళిక ఉండాలని సూచించారు. ఆక్వా సాగు, ఆక్వా పార్కు, ప్రాసెసింగ్ యూనిట్లు, బీచ్ టూరిజం, చేనేత పార్కు అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన వంటి అంశాలను ఇందులో జోడించాలన్నారు. పురుగు మందులు లేని వ్యవసాయ ఉత్పత్తుల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆ ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు ఉండాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ మద్రాస్ రోడ్డును అభివృద్ధి చేయండి

**మొదటి పేజీ తరువాయి** తగ్గి రవాణా సులభతరం అవుతుందన్నారు. ఈ రహదారి నిర్మాణం వల్ల ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రమాదాలను అరికట్టేందుకు దోహదం చేస్తుందన్నారు. పర్చూరు ఇంకొల్లు ప్రాంతాలలో అత్యధికంగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, రైతులకు ఎంత ఉపయోగపడుతుందన్నారు.  ఇంకొల్లు పర్చూరు రోడ్డుపై శీతల గడ్డంగులు అత్యధికంగా ఉన్నాయని రైతుల పంట ఉత్పత్తులను తరలించేందుకు ఈ రహదారి అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ రహదారి నిర్మాణంతో ప్రజలకు రైతాంగానికి ఉపయుక్తంగా ఉంటుందని అన్ని రహదారులకు ఈ రహదారి అనుసంధానంగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి  మంత్రికి వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు.

## వదర బాధితుల కోసం విరాళాల సేకరణ

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కనపర్తి గ్రామస్థులు వరద బాధితుల కోసం విరాళాలు సేకరించారు. ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ పిలుపు మేరకు సీఎం సహాయనిధికి నిధులు అందించేందుకు గ్రామస్థులు ఉద్యోగులు విరాళం సేకరించారు. శుక్రవారం కూడా వసూలు చేసి ఈ నిధిని ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు. కనపర్తిలోని తోపుపాలెం, పల్లెపాలెం, మేకలసోమయ్య పట్టపుపాలెం, గోవిందరాజుల పట్టపుపాలెంలో విరాళాలు సేకరిస్తున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు తుపాకుల సుబ్రహ్మణ్యం, ఎం.శ్రీనివాసరావు, పీతా చంద్రశేఖర్, జి.శ్రీనివాసరావు, ఏసురత్నం, నటరాజు పాల్గొన్నారు.

## నూతన యస్ఐగా సుమన్ బాధ్యతలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీసుస్టేషన్ నూతన యస్ఐగా ఆర్.సుమన్ గురువారం భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసు సిబ్బంది యస్ఐకు స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని శాంతిభద్రతల విషయం అదేవిధంగా పెండింగులో ఉన్న కేసుల వివరాలు ఇతర విషయాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం యస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలపై దృష్టిసారించి అణచివేస్తానని అన్నారు. యస్ఐగా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా మండలానికి చెందిన పలువురు కలిసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

# కూటమిలో కుంపటి!!

**మొదటి పేజీ తరువాయి** కొఠారి నాగేశ్వరరావు అన్నారు. బాలినేనితో రాజకీయంగా ఎన్నో ఇబ్బందులు, ఒడిదుడుకులు ఎదుర్కొన్నామన్నారు. గొడవలు, అక్రమ కేసులు బనాయించి బాలినేని పైశాచిక ఆనందం పొందారని గుర్తు చేశారు. అలాంటి బాలినేని నేడు జనసేనలోకి వస్తే ఆయనతో కలిసి మేము ఎలా పని చేయాలో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. బాలినేని రాకను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని టిడిపి నేత కొటారి నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

### త్వరలో జనసేనలో చేరుతా: మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

త్వరలో జనసేనపార్టీలోకి చేరుతున్నట్లు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గురువారం జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను కలిసిన బాలినేని అనంతరం మీడియాతో మాట్లాడారు. ఒంగోలులోనే పెద్ద సభ పెట్టి పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, నేతలు, కార్యకర్తలు జనసేన తీర్థం పుచ్చుకోనున్నట్లు పేర్కొన్నారు. ఏ పదవి ఆశించకుండా జనసేనలోకి వెళుతున్నట్లు తెలిపారు. పదవి కన్నా గౌరవం ముఖ్యం అని పవన్‌కల్యాణ్‌తో చెప్పానని బాలినేని అన్నారు. ప్రకాశం జిల్లాలో జనసేన ముఖ్యనేతలను, కార్యకర్తలను కలుపుకొని వెళతానని బాలినేని స్పష్టం చేశారు.

### కూటమితో ప్రయాణం సజావుగా సాగేనా?

త్వరలో జనసేనలోకి వస్తున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయ ప్రయాణం కత్తిమీద సాములా మారనుంది. మొన్నటి వరకు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకున్న దామచర్ల, బాలినేని కలిసి కూటమి ప్రయాణం సజావుగా సాగే పరిస్థితులు ఉన్నాయా? బాలినేనిపై ఉవ్వెత్తున ఎగిసిపడే టిడిపి, జనసేన కార్యకర్తలు ఆయన రాకను జీర్ణించుకొని ప్రశాంత వాతావరణంలో ఉంటారా? అనే ప్రశ్నలు కూటమి నేతలు, కార్యకర్తల్లో మెదులుతున్న ప్రశ్నలు. వాటికి సమాధానాలు గడిచే కాలమే చెప్పాలి.

## హెల్ప్ స్వచ్ఛంద సంస్థ 'మీకు తెలుసా'



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఐఇసి హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మల కొరకు ఎనిమిది వారాల అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం కండోమ్, సుఖవ్యాధులు నిర్మూలన (ఎస్‌టిఐ), చికిత్సపై విద్యార్థులకు హెల్ప్ టిఐ ప్రాజెక్టర్ బివి సాగర్ అధ్యక్షతన మేదరమెట్ల సేయింట్ ఆల్రనాడ్ హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మేదరమెట్ల ఎస్ఐఎస్‌కె రఫీ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనకు యువత, విద్యార్థుల కృషి చేయాలని కొంతమంది యువత మాదకద్రవ్యాలకు బానిసలై విచ్చలవిడి శృంగారానికి పాల్పడుతున్నారని తద్వారా చిన్న వయసులోని యువత హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధికి గురవుతున్నారన్నారు. హెల్ప్ టి ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల వివక్షత చూపించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశ్విరాధం, హెల్ప్ ఎంఈఏ రాధా డి. భార్గవ్, హెల్ప్ అవుట్ రిచ్ వర్కర్లు కే. కృష్ణ వేణి, కె. దుర్గాపి ఈ సువార్త నయోమి శారద, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైరల్ జ్వరంతో విద్యార్థినీ మృతి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన విద్యార్థినీ కొలకలూరి సునీత అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. సునీత ఉప్పుగుండూరులోని రఘూన్సీ ఓకేషనల్ కళాశాలలో నర్సింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది ఆరోగ్యం సరిగా లేక పోవడంతో గత ఐదు రోజులనుండి ఒంగోలు సూర్య వైద్యశాలలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. వైరల్ జ్వరం కంట్రోలు కాక మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. ఆచిన్నారి తల్లిదండ్రులు నాగార్జున, విజయభారతిలకు ఇద్దరు  ఆడపిల్లలు సునీత పెద్దఅమ్మాయి కూలీపనులు చేసుకుంటూ కుమార్తెలను బాగా చదివించుకుంటున్నారు.

ఈనేపద్యంలో చేతికంది వచ్చిన కన్నకూతురు కళ్ళ ముందే మృతి చెందడంతో కన్నీరు మున్నీరుగా విలపించడంతో సూపరులను కంటితడి పెట్టించింది. పదిరోజులనుండి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ప్రజాప్రతినిదులు సమన్వయం లోపించింది. పారిశద్యం పడకేయడంతో జ్వరాలు మరింత ప్రబలే ప్రమాదం ఉంది వైద్యసిబ్బంది గ్రామంలో వైద్యశిభిరం ఏర్పాటు చేసి మందులు అందచేసి ప్రజలు అనారోగ్యం పాలు పోకుండా గ్రామస్తులు కోరుతున్నారు.

# ఉచిత ఇసుకను పారదర్శకంగా సరఫరా చేయాలి



**మొదటి పేజీ తరువాయి** ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రజలకు తక్కువ రేటుకు ఇసుకను అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. క్షేత్ర స్థాయిలో ఉచిత ఇసుక పాలసీని పటిష్టంగా సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ఇసుక సరఫరా అయ్యేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉచిత ఇసుక పాలసీ ప్రకారం ఇసుకను ఉచితంగా ఇవ్వడమే కాకుండా ఆ ఇసుకను ఇంటివద్దకే డెలివరీ చేసే సదుపాయంను కూడా అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఇందుకొరకు కేవలం రవాణా, నిర్వహణ ఖర్చులను మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఉచితంగా ఇసుక పొందడానికి ప్రజల సౌకర్యార్థం గనులు, భూగర్భ సఖ ఆంధ్ర ప్రదేశ్ వారిచే ప్రత్యేక ఏపీ శాండ్ పోర్టల్‌ను రూపొందించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఇసుక కావాల్సిన ప్రజలు ఆన్ లైన్‌లో బుక్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వర్చువల్ కాన్ఫరెన్స్‌లో ఒంగోలు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, మైనింగ్ డిడి జగన్నాథరావు, లారీ యాజమాన్యం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మనోధైర్యంతో 'గొట్టిపాటి' ముందడుగు

**మొదటి పేజీ తరువాయి** వైఫల్యాలను ఎండగడుతూ ముందుకు సాగారు. నాడు గొట్టిపాటి రవికుమార్ పార్టీ మారినప్పుడు వ్యాపారాల కోసం పార్టీ మారాడని మాట్లాడిన నాయ కులు నేడు ఆవాక్కవుతున్నారు. గత ఐదేళ్లు ఎన్నో ఇబ్బందులు పెట్టినా పోరాడి ముందుకు సాగారు. ప్రకాశం జిల్లా ముఖ చిత్రంలో తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండడంతో ఆ కంచుకోట మూలాలపై దెబ్బ కొట్టాలని నాటి వైసీపీ ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసి ఆర్థిక ఇబ్బందులు పెట్టినా పసుపు జెండా కింద ఉండి పార్టీని ముందుకు నడిపించారు. కష్టకాలంలో రవికుమార్ ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టిన విషయం తెలుసుకున్న నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రవికుమార్ అధైర్యపడవద్దు అండగా నేనుంటానని నాడు భరోసా ఇచ్చారు. చంద్రబాబు ఇచ్చిన భరోసాతోనే ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం పార్టీ క్రియాశీలకంగా విజయం సాధించేందుకు ముమ్మరంగా శ్రమించారు. అధికారం లేకపోవడంతో పార్టీలు మారే వారు చూశాం కానీ అధికారం లేకపోయినా నమ్ముకున్న జెండా కోసం నిలబడ్డ మహానేతగా నిలిచిపోయారు గొట్టిపాటి రవికుమార్. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉందని హడావుడి కానీ గొట్టిపాటి మనసులో అధికార దాహం కనిపించటం లేదు. అందుకనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. విజయవాడ నగర ప్రాంతాన్ని అతలాకుతలం చేసిన వరద బీభత్సంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన ప్రాంతాలలో దగ్గరుండి విద్యుత్ సిబ్బందితో సత్వరమే విద్యుత్ సౌకర్యం కల్పించేలా చేసి ఆ ప్రాంత ప్రజలతో శభాష్ అనిపించుకున్నారు. విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకొని వంద రోజుల్లోనే  సూపర్ సిక్స్‌గా నిలిచారు గొట్టిపాటి రవికుమార్. ప్రకాశం జిల్లాలో రవికుమార్ చేస్తున్న సేవలు పట్ల ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు, కార్యకర్తలు ఆయన అనుచరులు అభిమానులు నీరాజనాలు పలుకుతున్నారు.

## నేడు నటసామ్రాట్ అక్కినేని జయంతి వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు జయంతి వేడుకలు 20వ తేదీ శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు అక్కినేని కళాపరిషత్ అధ్యక్షులు కల్లగుంట కృష్ణయ్య తెలిపారు. ఉదయం 9 గంటలకు కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న అక్కినేని  విగ్రహానికి క్షీరాభిషేకం, పూలమాలలు సమర్పించి నివాళి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు సి.వి.ఎన్. రీడింగ్ రూమ్ ఆవరణలో ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు వ్యాఖ్యానంలో అక్కినేని నాగేశ్వరావు గీతాలతో సంగీత విభావరి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాయనీగాయకులుగా గణేష్ పాత్రో (విజయనగరం),  బాలరాజు (నరసరావుపేట), హేమమాలిని (గుంటూరు), విజయ్, పూర్ణిమ (ఒంగోలు)  పాల్గొని అక్కినేని చిత్రాలలోని మధుర గీతాలు ఆలపిస్తారని అన్నారు. సంగీత విభావరి అనంతరం అభిమానులకు అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్కినేని నాగేశ్వరావు జయంతి వేడుకలలో ముఖ్య అతిథులుగా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు తదితరులు పాల్గొంటారని అన్నారు. కనుక అక్కినేని జయంతి వేడుకలలో అయన అభిమానులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## వరద బాధితులకు కమల విద్యా సంస్థలు లక్ష విరాళం



మార్కాపురం, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితులకు కమలా విద్యాసంస్థల విరాళంస్థానిక మార్కాపురం పట్టణం నందు గల కమలా విద్యాసంస్థల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదల వలన అతలాకుతులమైన విజయవాడ ప్రాంతం ప్రజలకు సహాయార్థం తమవంతుగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డికి ఒక లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు సేవాభావంతో ముందుకు వచ్చి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమలా విద్యాసంస్థల కరస్పాండెంట్, వైస్ ప్రెసిడెంట్ పి.పవన్ కుమార్, పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త 'వూటుకూరు' ఆకస్మిక మృతి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ వ్యాపారవేత్త, భట్టిప్రో లు కూరగాయల మార్కెట్ హోల్సేల్ కమిషన్ ఏజెంట్ వూటుకూరు వెంకటేశ్వర స్వామి(స్వామి)(70) అనారోగ్య కారణాల దృష్ట్యా గురువారం ఉదయం ఆకస్మిక మృతి చెందారు. ఈయన 1970 దశకము నుండి కూరగాయల కమిషన్ ఏజెంట్ స్వర్గీయ మానేపల్లి నరసింహారావు శిష్యురికంలో వెజిటబుల్ వ్యాపారంలో ప్రవేశించారు. అంచలంచెలుగా వ్యాపారాన్ని అభివృద్ధి పరచుకుని,పండ్ల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు.ఈయన మార్కెట్ లోనే కాక,వారం రోజుల్లో ఎక్కడ కూరగాయల సంతలు ఉన్న అక్కడికి ఈయన కూరగాయలు తన మనుషులతో పాటు వ్యాపారం చేయించి ప్రజలకు చేరువయ్యారు. ఈయనకు భార్య,నలుగురు కుమారులు,కుమార్తె ఉన్నారు. స్వామి మృతిని తెలుసుకున్న గ్రామానికి చెందిన తూనుగుంట్ల సాయిబాబా,ఖలీం భాషా, తూనుగుంట్ల ఉమామహేశ్వరరావు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు,గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు స్వామి మృతదేహాన్ని సందర్శించి,శ్రద్ధాంజలి ఘటించి,పూలమాలు వేసి,కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

## లడ్డును అపవిత్రం చేశారు: సోమరౌతు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తిరుపతి లడ్డూ మహాప్రసాదం నాణ్యత కోల్పోయేలా చేసిన,బ్లూ బ్యాచ్‌కి "తిరుమల వెంకన్న" తగిన శాస్తి చేసినా,ఇంకా ప్రమాణాలు చేస్తామని అరవడం విడ్డూరంగా ఉందని జనసేన జిల్లా కార్యదర్శి సోమరౌతు అనూరాధ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ దొంగే,దొంగ-దొంగ అన్న చందంగా వైసీపీ పరిస్థితి దిగజారిందని,దానికి విషప్రచారం చేస్తున్న,బ్లూ మీడియా,బ్లూ పత్రికలు ఇప్పటికే విలువలు లేనివిగా ప్రజలు గుర్తించారన్నారు.ప్రతీ రోజు మీ నాయకుడి జగన్ పై వస్తున్న ఆరోపణలపై ఎందుకు ప్రమాణాలు చేస్తామని ముందుకు రావడం లేదన్నారు.చేసిన పాపాలు,ప్ర మాణాలు చేస్తే పోవని,ఎప్పుడు పాపాలు అప్పుడు అనుభవించాల్సిందేనని,ఎన్ని దుర్మార్గాలు చేశారో,ఎన్నెన్ని అరాచకాలకు పాల్పడ్డారో ప్రజలు అందరూ గమని స్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను మాట అనేముందు మీరు మీకు ప్రమాణాలు చేసుకుని మాట్లాడాలని,ఇంకా టైం దగ్గర పడే కొద్దీ ఇలాంటి దుర్మార్గపు విమర్శలు చేస్తారని అన్నారు.తిరుమల లడ్డూ విశిష్టత గురించి తెలియని వ్యక్తులు చైర్మన్ గా ఉంటే ఇలానే ఉంటుం దన్నారు. పనికిమాలిన వారు చేసే ఛాలెంజ్ కు స్పందించి ముఖ్య మంత్రి చంద్రబాబు తన విలువైన సమయం వృధా చేసుకోరని,పదే పదే ట్రోలింగ్ ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి బ్లూ మీడియా చేస్తున్న ప్రయత్నాలు ఆపకపోతే తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని అనూరాధ అన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్: ఎమ్మెల్యే



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అధికారులు, నాయకులు కలసి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు అర్జీల ద్వారా తమ సమస్యలను ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు దృష్టికి తీసుకొచ్చారు.ప్రజల సమస్యలను తెలుసుకొని పరి ష్కారంకు ఆయా శాఖల అధికారులతో మాట్లాడా రు. ఎప్పటికప్పుడు అర్జీల పరిష్కారం గురించి తెలి యజే యాలని అధికారులను ఆదేశించారు. ఈ సంద ర్భం గా నరేంద్ర వర్మరాజు మాట్లాడుతూ గురువారం కర్లపా లెం, శుక్రవారం పిట్టలవానిపాలెం, సోమవారం, మం గళవారం బాపట్ల ,బుధవారం బాపట్లరూరల్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ వెంకటరత్నం, ఇంచార్జి ఎంపీడీఓ ఏలీషా బాబు, నాయకులు వై భూపతిరావు ,నక్కల వెం కట స్వామి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య ,విద్యుత్, ఇరిగేషన్ ఆర్ డ బ్ల్యూ అధికారులు కోటేశ్వరరావు,శ్రీనివాసరావు, దిలీ ప్,ఎస్ ఐ రవీంద్ర ,పమిడి భాస్కరరావు, మడసాని బాలాజీ, గొట్టిపాటి శ్రీకృష్ణ, చిలకల సురేంద్ర ,షేక్ బాజి , పఠాన్ అహ్మద్ బాష ,బాష ,పమిడిబోయిన శ్రీనివా స రావు, కృష్ణ చలపతిరెడ్డి, జోగి సజ్జనారావు పాల్గొన్నారు.

## దేవస్థానంలో త్రీఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు చర్యలు



నగరం, మేజర్‌న్యూస్: పల్లె వాతావరణంలో దినదినాభివృద్ధి చెందుతున్న మండల కేంద్రమైన నగరం-శ్రీగిరిపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీపద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులకు, పేద ప్రజలకు అవసరమైన వసతులు కల్పించాల్సివుందని, సరైన విద్యుత్ సౌకర్యం లేకపోవటంతో పేదలు వ్యయప్రయాసలకు గురౌతున్నారని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గురువారం మంత్రి అనగాని ఆలయాన్ని సందర్శించిన సందర్భంలో దేవస్థానంలో విద్యుత్ త్రీఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ లేకపోవటంతో పెళ్ళిళ్ళు, ఇతర కార్యక్రమాల నిర్వహణకు జనరేటర్ వాడకంతో అధిక వ్యయం అవుతు ందని, దీనితో పేదలకు తీవ్ర అసౌకర్యంగా వుందని కమిటీ సభ్యులు ఆయన దృష్టికి తెచ్చారు. స్పందిం చిన మంత్రి అనగాని వెంటనే విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తెస్తూ దేవస్థానంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రి సత్యప్ర సాద్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కో చైర్మన్ తూనుగుంట్ల జగదీష్‌కుమార్, కార్యదర్శి యల్లాప్రగడ సీతాపతి, సభ్యులు చింతల వెంకటశేష సాయిప్రసాద్, మట్ట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్యూటీ బాపట్లకై మూడవరోజు స్వచ్ఛత హి సేవ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టబడిన స్వచ్ఛతా హి సేవా 2024 కార్యక్రమము బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశాలతో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ దిశా నిర్దేశంతో బాపట్ల మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 1 వరకు జరిగే స్వచ్ఛత హీ సేవ 2024 షెడ్యూల్లో భాగంగా 3వ రోజు 19-09-2024 న బాపట్ల పురపాలక సంఘము నందు 7,8 వార్డులలో 2 జేసీబీ లు, 5 ట్రాక్టర్ లు, 1బాబ్ కాట్, 70 మంది పారిశుద్ధ్య కార్మికులతో మెగా శానిటేషన్ డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగింది.సదరు కార్యక్రమంలో 7,8 వార్డుల నందలి అన్ని డ్రైన్ లు, గార్బేజ్ పాయింట్ లు, రోడ్లు శుభ్రపరచడమైనది. ఐ ఈ సి లో భాగంగా వార్డు ప్రజలకు తడి చెత్త,పొడి చెత్త హానికర వ్యర్థాలను వేరు చేయడం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఎన్విరాన్మెంటల్ ఇంజనీరు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఉద్యోగిని సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

బాపట్ల మేజర్‌న్యూస్: విధుల పట్ల నిర్లక్ష్యం అవినీతి ఆరోపణలపై చీరాల ఉప ఖజానా అధికారి కె భాగ్యలక్ష్మి ని సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. చీరాల ఉప ఖజానా కార్యాలయంలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై తక్షణమే స్పందించారు. చీరాల ఆర్డీవో సూర్యనారాయణరెడ్డిని ఇటీవల విచారణ అధికారిగా నియమించారు. ప్రాథమిక విచారణ నివేదిక ఆధారంగా ఉప ఖజానా అధికారి కె భాగ్యలక్ష్మిని సరెండర్ చేశారు. ఆ కార్యాలయంలో పనిచేస్తున్న మిగిలిన సిబ్బంది మొత్తంపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా ప్రకాశం జిల్లాలోని దూర ప్రాంతాలకు బదిలీ చేస్తున్నట్లు ఖజానాశాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి జిల్లా కలెక్టర్ లేఖ పంపారు. తక్షణమే అక్కడ సిబ్బంది బదిలీ కానున్నారని కలెక్టర్ తెలిపారు.

## ఎమ్మెల్యే ఉగ్రని కలిసిన ఎస్సై శ్రీరామ్



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నూతన ఎస్సైగా టి.శ్రీరామ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు .అనంతరం ఎమ్యెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా ఎమ్యెల్యేకు పూల మొక్కను అంద జేశారు. ఈ సంధర్భంగా ఎస్సై శ్రీరామ్ మాట్లాడు తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

## ఎస్పీ దామోదర్‌ని కలిసిన కోటపాటి జనార్ధన్ రావు



పొమూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ దామోదర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ముఖ్యమైన అంశాలపై ఎస్పీ దామోదర్‌తో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు చర్చించారు.

## ఉచిత ఇసుక విదానంపై ముఖ్యమంత్రి కలెక్టర్‌లతో సమీక్ష సమావేశం





బాపట్ల, మేజర్‌న్యూస్: ఉచిత ఇసుక విధానం సమర్థంగా నిర్వహించడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఉచిత ఇసుక విధానం కొరకు రూపొందించిన ఆన్‌లైన్ బుకింగ్ ను వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర రాజధాని నుంచి గురువారం ప్రారంభించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ లు హాజరయ్యారు. స్నేహ పూర్వకమైన ప్రభుత్వం కనుక వినియోగదారులందరికీ ఉచిత విధానం అందుబాటులోకి తెచ్చామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. ఎవరైనా ఎక్కడి నుంచైనా ఇసుకను ఆన్ లైన్ లో బుక్ చేసుకోవచ్చన్నారు. పర్యవేక్షణ లేకపోతే ఇసుక అక్రమ తవ్వకాలతో భూగర్భ జలాలు దెబ్బతింటాయని గుర్తించామన్నారు. ఇసుక అక్రమ రవాణా, తవ్వకాలు అరికట్టడానికే కొన్ని నిబంధనలు అమలులో ఉంచామన్నారు. ఇసుక తరలించే వాహనాలను ట్రాకింగ్ చేస్తామన్నారు. ఇసుక ఉచితంగా అందుబాటులో ఉందని ప్రజలలో నమ్మకం కల్పిస్తున్నామన్నారు. ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్న వారికి స్లాట్ విధానం అమలవుతుందని, ఏ సమయంలో వాహనం వస్తుందో స్పష్టమైన వివరాలు ఉంటాయన్నారు. పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని ఆయన సూచించారు.సమావేశంలో జిల్లా నుంచి మైన్స్ ఏడి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.





# రూ.5లకే నాణ్యమైన భోజనం



కనిగిరి, మేజర్‌న్యూస్: అన్నా క్యాంటీన్‌లో 5 రూపాయలకే నాణ్యమైన రుచికరమైన భోజనం లభిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని తీగలగొందిలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా పేదలకు ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించి అనంతరం అక్కడే వారితో కలిసి భోజనం చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎవ్వరూ కూడా ఆకలితో ఉండకూడదనే ఉద్దేశ్యంతో పేదలకు తక్కువ ధరకు నాణ్యమైన భోజనం అందించేందుకు టీడీపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌లను గత వైకాపా ప్రభుత్వం మూసివేసిందన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు నేడు అన్నా క్యాంటీన్ లను పుణ ప్రారంభించినట్లు తెలిపారు. మొదటి విడతలో రాష్ట్రంలో 100 అన్నా క్యాంటీన్ లు ప్రారంభించగా గురువారం 75 ప్రారంభించినట్లు చెప్పారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో భోజనం పెట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పూటకు 500 మందికి భోజనం కలదని అవసరమయితే 1000 మందికి అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. హరే కృష్ణ సంస్థ ఆధ్వర్యంలో నాణ్యమైన భోజనం పెట్టడం జరుగుతుం దని పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకట రెడ్డి, మండల టీడీపి అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, సి.ఎస్.పురం మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీని వాసులు, టీడీపి నాయకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, యారవ శ్రీనివాసులు, కోటా సురేష్, మారుతి, ఇ.వి.నారాయణ, తిరుపాలు, రిజ్వాన్, అహ్మద్, ఖాదర్ తదితరులు ఉన్నారు.

## అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద అన్నా క్యాంటీన్ గురువారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. మొదటిగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి తదనంతరం స్వయంగా ప్రజలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ చాలా సంవత్స రంల తర్వాత అన్నా క్యాంటీన్‌ను తిరిగి ప్రారంభిం చటం ఎంతో సంతోషాన్నిస్తుందని 5 రూపాయలకే టిఫిన్, భోజనం అందించడం ఒక్క కూటమి ప్రభుత్వ మునకే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రు పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి చొరవతో అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేయటం జరిగిం దని అన్నారు. భవిష్యత్తులో అన్నా క్యాంటీన్‌కు తన సహకారం అందించి మరింత ఎక్కువ మందికి భోజనం ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్, మార్కాపురం నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియో జకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు, పట్టణ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాపట్ల అభివృద్ధికి సహకరించాలని

# సీఎంను కోరిన ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబా బును బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిశారు. ఈ మేరకు ఆయన నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలను సీఎంకు వివరించారు. బాపట్ల నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలిపేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. తుఫాను ప్రభావం తో నియోజకవర్గంలో వేలాది ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని రైతాంగాన్ని ఆదుకోవా లన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికి అండగా ఉండాలని సీఎంను కోరారు. వరద సమయంలో అనుక్షణం ప్రజలను అప్రమత్తం చేసి రైతాంగానికి తోడుగా నిలిచామని ఆయన వివరిం చారు. మంత్రులు జిల్లా యంత్రాంగం కంటిమీద కును కు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా పనిచేశామని అధినేతకు తెలిపారు. నియోజకవర్గంలోని పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసేలా చూడాలని కోరారు. తుఫాన్, వరదల కారణంగా తీవ్ర నష్టం చవి చూడాల్సిన వచ్చిందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలిపేందుకు సహకారం అందించాలని కోరారు.

## గ్రామ సభలు నిర్వహించాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: గ్రామ సభలు 20 నుంచి 26 వ తేదీ వరకు అధికారులు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో గురువారం ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు ప్రభుత్వం ఏర్పాటైన నాటినుండి సుపరిపాలన అందిస్తున్న తీరును ప్రజలలోకి తీసుకువెళ్లాలని కలెక్టర్ చెప్పారు. సంక్షోభంలోనూ సంక్షేమం అమలు చేస్తున్న తీరు ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు తెలియపరచాలన్నారు. ఆయా గృహాలకు గ్రామ సచివాలయాల సిబ్బందితో మ్యాపింగ్ చేయాలన్నారు. మండల విజన్, బాపట్ల విజన్ లక్ష్యంతో గ్రామసభలు చేపట్టాలన్నారు. ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిం చాలన్నారు. విడుదలైన ప్రచార పత్రాలు, పోస్టర్లను ఆయా మండలాలకు తక్షణమే పంపాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవాలో ప్రజలు భాగస్వామ్యం కావాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: పరిశుభ్రమైన, స్వచ్ఛమైన పట్టణాలు ,గ్రామాలే లక్ష్యంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని కనిగిరి ఆర్డీఓ పి.జాన్ ఇర్విన్ పిలుపు నిచ్చారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలలో ఈ వేస్టేజ్‌పై అవగాహన కలిగించి ఈ వేస్టేజ్ సేకరించడం జరిగింది. అనంతరం మ్యాప్స్ మై ఇండియాను ఉపయోగించి చెత్త దిబ్బలను గుర్తించి వాటిని తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ జాన్ ఇర్విన్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా కనిగిరి డివిజన్ వ్యాప్తంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్ కుమార్ రెడ్డి, పురపాలక సంఘం ఆర్ఐ ప్రదీప్, ఎఈ కోటేశ్వరరా వు,హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, శానిటరీ కార్యదర్శు లు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, రెవిన్యూ సిబ్బంది, పురపాలక సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలం కరేడు పంచాయతీలోని పల్లెపాలెం గ్రామంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఇంత వరకు సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేందుకు శుక్రవారం ఉదయం 9గంటలకు ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కందుకూరు కార్యాలయ ప్రతినిధి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొంటారని తెలిపారు.

# ఉత్సాహంగా మండల స్థాయి క్రీడా, ఆటల పోటీల ఎంపిక





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం నందు ఈ నెల 19, 20 తేదీల్లో టోర్నమెంట్ కం సెలక్షన్స్ 'స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా' ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా, ఆటల పోటీలను మండల విద్యాశాఖాధికారి బి.మస్తాన్ నాయక్ ప్రారంభించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.నారాయణ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్, హెచ్.రామానాయక్ తెలిపారు. మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు రామచంద్ర కోట, బొమ్మలాపురం, వై.చెర్లోపల్లి, మోడల్ స్కూల్ మల్లికార్జునపురం, ఐనముక్కల బాలికల గురుకులం, ఏకలవ్య స్కూల్ తిమ్మాపురం, కే.జి.బి.వి దోర్నాల పాఠశాలల నుంచి 200 మంది బాల, బాలికలు పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి, ప్రతిభను చాటి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగినది. మండల విద్యాశాఖాధికారి బి.మస్తాన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు స్కూల్ గేమ్స్ దోహదపడతాయని పేర్కొన్నారు. మండల స్థాయి ఆటల పోటీలలో విజేతలు బాలురు విభాగం కబడ్డీ జి.హెచ్.ఎస్-దోర్నాల విన్నర్స్‌గా, జడ్పీ.హెచ్.ఎస్ ఆర్.సి.కోట రన్నర్స్‌గా సత్తా చాటారు. వాలీబాల్ జి.హెచ్.ఎస్ - దోర్నాల విన్నర్స్‌గా, ఆర్. సి కోట రన్నర్స్‌గా గెలుపొందారు. యోగా జి.హెచ్.ఎస్ - దోర్నాల విన్నర్స్‌గా, ఏపీ మోడల్ స్కూల్- మల్లికార్జునపురం విజయం సాధించారు. షెటిల్ బ్యాడ్మింటన్ జి.హెచ్.ఎస్ - దోర్నాల విన్నర్స్‌గా, మోడల్ స్కూల్ మల్లికార్జునపురం రన్నర్స్‌గా సత్తా చాటారు. చదరంగం జి.హెచ్.ఎస్ - దోర్నాల విన్నర్స్ గాను, ఏకలవ్య -తిమ్మాపురం రన్నర్స్ గాను గెలుపొందారు. ఖోఖో జడ్పీహెచ్ఎస్ - ఆర్.సి.కోట విన్నర్స్ గాని, జి.హె చ్.ఎస్ - దోర్నాల రన్నర్స్‌గా సత్తా చాటారు. గురువారం అండర్ - 14, అండర్-17 బాల, బాలికల విభాగాలందు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, యోగా, షటిల్ బ్యాడ్మింటన్, చదరంగం, అథ్లెటిక్స్ ఈవెంట్స్ క్రీడా, ఆటల పోటీలను మండలంలోని వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్ (జి.హెచ్.ఎస్ దోర్నాల), రోహిణి (జడ్పీ హెచ్.ఎస్ - ఆర్.సి కోట), సిద్దు (ఏపీ మోడల్ స్కూల్ - మల్లికార్జునపురం), సరస్వతి బాయి (గురుకుల పాఠశాల - ఐనముక్కల), ప్రీతి (ఏకలవ్య స్కూల్ -తిమ్మాపురం)వారి పర్యవేక్షణలో ఈ ఎంపిక కార్యక్రమం నిర్వహించబడునన్నారు. ఈనెల 20న అథ్లెటిక్స్ ఈవెంట్స్ నిర్వహించబడును. ఈ మండల స్థాయి ఆటల పోటీల్లో క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి, మంచి ప్రతిభను కనపరిచిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయటం జరిగినది.

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని గజ్జలకొండ గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి క్రీడా పోటీలు ఈనెల 19, 20 తేదీలలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 15 ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు 350కి పైగా అథ్లెటిక్స్, స్పోర్ట్స్ క్రీడలకు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డా రామాంజనేయ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ జె.కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు ఎన్.వెంకటేశ్వర రెడ్డి, చిలకల అశోక్ రెడ్డి, దాతలు బి.రా మారావు, పివిఎస్ రాయప్పారావు, తలపాటి సుధాకర్, మండల క్రీడా సమన్వయకర్త పి.బాబు రావు, ఏ.వెంక టస్వామి, స్కౌట్ మాస్టర్ వలపపూరి కొండయ్య పాల్గొన్నారు.

## పొలం తగాదా ఘర్షణలో ముద్దాయిలు అరెస్ట్




పెద్దారవీడు, మేజర్‌న్యూస్: కర్రల సమరాన్ని తలపించిన పెద్దారవీడు మండలంలోని రాజంపల్లి పొలం తగాదా ఘర్షణ ఓ వర్గీయులపై విచక్షణా రహితంగా కర్రలతో దాడి చేసిన మరో వర్గం ఘటనలో ఐదుగురికి గాయాలైన విషయం అందరికీ తెలిసినదే దీనిపైన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పి, ఎర్రగొండపాలెం సిఐ పర్యవేక్షణలో పెద్దారవీడు ఎస్ఐ తన సిబ్బందితో ప్రత్యేక బృందంగా ఏర్పడి ముద్దాయిలను ఈనెల 18న అరెస్టు చేసి, గురువారం కోర్టులో హాజరుపరచటం జరిగిందని ఎస్సై తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని మోటుపల్లి, పందువ నాగులవరం, జాల్లపాలెం, గుడిపాటి పల్లి, కంకణంపాడు, వెలిగండ్ల, ఇమ్మడిచెరువు తదితర గ్రామపంచాయతీలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. మండలంలోని హుస్సేన్‌పురం పంచాయతీలో జరిగిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ఈవోపీ ఆర్డి తాతపూడి సుకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఇండ్లతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు, గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆదర్శ విద్యాసంస్థల ప్రాంగణంలో ప్రభుత్వ పాఠశాలల గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, ఎంపీపీ కడప లక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా ప్రాంగణంలో రిబ్బన్ కట్ చేసి కబడ్డీ, షటిల్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, నేటి పోటీ ప్రపంచంలో క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి, మంచి ఆరోగ్యానికి ఉపయోగపడతాయని, క్రీడలు కేవలం గెలుపు కోసమే కాకుండా, కలిసి కట్టుగా ఐకమత్యంగా పని చేయాలనే స్ఫూర్తి నింపుతాయని ప్రతీ విద్యార్థి క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, స్కూల్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడల్లో పాల్గొనే ప్రతీ విద్యారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ కేతావత్ రామయ్య, ఎంఈఓలు కావడి వెంకటేశ్వర్లు, జింకా వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో పిల్లల సంఖ్య పెంపుపై శ్రద్ధ పెట్టాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈ మండలంలో జరుగుమల్లి కామేపల్లి సెక్టార్ పరిధిలో అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. అయితే ఈ రెండు కేంద్రాల్లో పిల్లల సంఖ్య చాలా గణనీయంగా తగ్గినాయని అందు కారణం కార్యకర్తలు రూపమా అంటూ మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం నిర్మల సత్యనారాయణ ఈ సందర్భంగా పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పౌష్టికాహార మహోత్సవ కార్యక్రమం మల్లేశ్వర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో ఈ మండలంలో కేంద్రంలో పిల్లల సంఖ్య అధికంగా ఉండేది ఇప్పుడు కేంద్రాల్లో పనితీరు చూస్తే ఇద్దరు ముగ్గురు పిల్లలు తప్ప ఎక్కడ పిల్లలు సంఖ్య అధికంగా ఉండే విధంగా కనిపించడం లేదు వాటికి గల కారణాలు ఏమిటి కార్యకర్తలు లోపమా గ్రామాలలో లోపమా అర్థం కావడం లేదు త్వరలో అంగన్వాడి కేంద్రాల్లో తనిఖీలు నిర్వహిస్తామన్నారు. కార్య కర్తలు కేంద్రాల పిల్లల సంఖ్య పెంచకపోతే ఉన్న అంగన్వాడీ పోస్టులు పోయే అవకాశాలు ఉన్నాయని, బాధ్యతగా విధు లు చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ సూపర్వైజర్లు విజయ భారతి పాల్గొన్నారు.

# ఐహెచ్‌ఐపి పై శిక్షణ కార్యక్రమం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పరిధిలోని ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులకు జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ సమావేశ మందిరము నందు ఐ హెచ్ ఐ పి పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఐహెచ్‌ఐపి యొక్క ఆవశ్యకతను, సీజనల్ డిసీజెస్ పై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ప్రైవేట్ హాస్పిటల్స్ వారికి ఆదేశించడం జరిగింది. వర్షాలు కురిసిన నేపథ్యంలో నీరు కలుషితమైతే అతిసారం,టైఫాయిడ్,హెపటైటిస్ వంటి వ్యాధులు మురుగు కాల్వలలోను ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండటం వలన దోమలు ప్రబలి డెంగ్యూ , చికున్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అటువంటి వాటి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చికిత్స కోసం వచ్చే రోగుల వివరాలు ప్రతిరోజు ఐహెచ్‌ఐపి పోర్టల్ లో నమోదు చేసి పంపాలని యాజమాన్యాలకు డిఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ ఆదేశించారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, ఎన్ హెచ్ ఎం జిల్లా ప్రోగ్రాం పర్యవేక్షణ అధికారి డాక్టర్.రోహిణి రత్నశ్రీ, జిల్లా డేటా మేనేజర్ యన్.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షణ



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: శాక్తేయ యుగాలనాడు స్వయంభూగా వెలసిన శ్రీ త్రిపురాంబిక సమేత స్వామి వారలకు త్రిపురాంతకం మండల భక్తులు భక్తశ్రద్ధలతో పౌర్ణమి సందర్భంగా బుధవారం పెద్ద ఎత్తున వేద పండితులతో పూజలు చేసి గిరిప్రదక్షిణ నిర్వహించారు. ప్రపంచంలోనే రాతి శ్రీ చక్రంపై శివాలయాన్ని నిర్మించిన ఏకైక శివ క్షేత్రం శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రం. ఈ క్షేత్రంలో స్వయంభూగా వెలసిన స్వామి వారిని స్కంద గిరి. అరుణగిరి అని భక్తులు పిలుస్తారు. ఇంత గొప్ప పవిత్ర పుణ్య క్షేత్రంనకు గిరి ప్రదక్షిణ కార్యక్ర మం నిర్వహించడం ఎంతో చెప్పుకో దిగిన విశేషం. ఇదే గిరిప్రదక్షిణ తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో మూడుసార్లు చేస్తే ఎంత ఫలితం దక్కుతుందో ఈ క్షేత్రంలో కూడా అదే విధంగా చేస్తే అంతే పుణ్య ఫలం లభిస్తుందని పెద్దలు పండితులు చెబుతుంటారు ఈ సందర్భంగా అరుణాచల శివ అరుణాచల శివ అని మంత్రం ఈ శివుడే మనక్షేత్రంలో వెలసిన త్రిపురాంతకేశ్వరుడు. ఈ క్షేత్రంలో బుధవారం దేవస్థానం పాలక మండలి అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి విశ్వంస్వామి మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులు అనేకమంది అన్ని వర్గాల భక్తులు ఈ కార్యక్రమంలో గిరిప్రదక్షిణ చేసి స్వామిని దర్శించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాజీ సైనికులకు కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు: తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్ట మొదట సారి మాజీ సైనికులకు కూడా ప్రత్యేకమైన కార్పొరే షన్ ఏర్పాటు చేయటానికి కాబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారధి తెలియజేయటం హర్షణీయం అని తెలియజేసి ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తునట్లు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపిటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు తెలియజేశారు. దేశ సేవ చేసే క్రమంలో ఎన్నో ఒడిదు డుకులను ఎదుర్కొని, శరీర భాగాల నే కాకుండా ప్రాణా లను సైతం తృణప్రాయంగా అర్పించే సైనికులకు లబ్ధి చేకూర్చే విధంగా నిర్ణయం తీసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ కి అదేవిధంగా యువగళ యాత్ర ద్వారా మాజీ సైనికుల బాధలను, సమస్యలను సంపూర్ణం గా గ్రహించిన ఆంధ్ర ప్రదేశ్ మంత్రి నారా లోకేష్‌బాబుకి మా మాజీ సైనికుల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎంపిటీసీ తాండ్ర సాంబశివరావు తెలి యజే శారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, సి హెచ్ వి కృష్ణారావు, మేకా ఏడుకొండల రావు, షేక్ కరిమిల్లా, డి వెంకటేశ్వర్లు, రుక్మధర రావు, మునిపల్లె శ్రీనివాసరావు, మద్దిన సింగయ్య, పి రాధా కృష్ణ మూర్తి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## సీఐ భీమానాయక్‌ను కలిసిన టీడీపీ నేతలు




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: సీఐ భీమా నాయక్‌ను కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త శ్యామల కాశిరెడ్డి వెలిగండ్ల మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంక టరెడ్డి మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి గురువారం పామూ రు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సీఐ భీమా నాయక్‌ను మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శా లువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త శ్యామల కాశిరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కేసరి రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇ తర నాయకులు తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టిసారించిన ఎస్సై



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్ ఐ టి అనిల్ కుమార్ అన్నారు. గురువారం చెరుకుపల్లి మెయిన్ సెంటర్లో ఆయన ట్రాఫిక్ పై ప్రత్యేక సిబ్బందితో దృష్టిసారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోపుడు బళ్ళు, టిఫిన్ అమ్మివారు ట్రాఫిక్ కు ఆటంకం కలగకుండా చూడాలి అని ఆయన అన్నారు. అలా ఆటంకం కలిగించిన వారిపై చట్టరీ చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కారింకి సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిరుదాన్యాలతో రక్తహీనత నివారణ



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పాతనందయపాలెం గ్రామంలో ఐసీడీస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పౌష్టికాహార మసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుదాన్యాలతో ఏర్పాటు చేసిన ఆహారంను ప్రదర్శించారు. గర్భిణులు, బాలింతలు, బాలికలకు రక్తహీనత లక్షణాలు, నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీస్ సూపర్వైజర్ సౌజన్య, సర్పంచ్ కావూరి చిట్టెమ్మ ,ఎం ఎల్ హెచ్‌పి లావణ్య, ఎం ఎస్ కె ఆనందకుమారి, కార్యదర్శి మురళీకృష్ణారెడ్డి ,అంగ న్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలు నష్టదాయకం

## టిడిపి, వైసిపి తమ వైకిరిని వెల్లడించాలి

## 100 రోజుల పాలన మాటలకూ ఆచరణకూ పొంతనలేదు

## మీడియాతో సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జమిలిఎన్నికలు దేశానికి, ప్రజలకు నష్టదాయకమని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు చెప్పారు. గురువారం ఉదయం ఒంగోలు సుందరయ్య భవన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర మంత్రివర్గం జమిలీ ఎన్నికల విధానాన్ని ఆమోదించిందని, ఇది దేశంలోని ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలిగిస్తుందన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక అనే నినాదంతో ముందుకు తెచ్చారని, అది రానురాను ఒకే దేశం ఒకే నేత మోడి అన్నట్లుగా మార్చుతారని ఆందోళన వ్యక్తం చేశారు. మోడి నియంతగామారి అణగదొక్క డానికే మార్గం ఎంచుకున్నారన్నారు. దేశంలో విభిన్న జాతులు, కులాలు, మతాలున్నందునే ఫెడరల్ వ్యవస్థను తెచ్చారన్నారు. రాష్ట్రాల్లో ఒకవేళ ప్రభుత్వాలు కూలినా అక్కడ వెంటనే ఎన్నికలు జరిపే పరిస్థితి ఉండబోదన్నారు. మోడి తన వైఫల్యాను కప్పిపుచ్చుకునేందుకు జమిలీ ఎన్నికలను తెరమీదకు తెచ్చారన్నారు. 2047 నాటికి వికసితభారతం సాధించాలంటే ఈ ఎన్నికలు కావాలని చెబుతున్నారని, ఇదిసరికాద న్నారు. పెద్దనోట్ల రద్దుతో నల్లధనం పోతుందని చెప్పారని, ఇప్పుడు ఎన్నికల్లో ఎన్ని కోట్లు ఖర్చుపెట్టారో తెలియదా? అని ప్రశ్నించారు. కాశ్మీర్లో 360నిబంధన ఎత్తేస్తే ఉగ్రవాదం పోతుందని చెప్పారని, ఇప్పుడు నిజంగా పోయిందా? అన్నారు. కనీసం పెట్రోలు ధరలు కొంత కాలం పెంచకుండా ఉంటామనే ప్రకటన కూడా చేయలేని దుస్థితిలో కేంద్రం ఉందన్నారు. నష్టదాయకమైన జమిలి ఎన్నికలపై రాష్ట్రంలోని తెలుగుదేశం, వైసిపి తన వైకిరిని వెల్లడించాలని డిమాండు చేశారు. జమిలీ ఎన్నికల వల్ల ప్రాంతీయపార్టీల మనుగడకు నష్టం జరుగు తుందని తెలిసినా మోడి భయంతో ఈరెండు పార్టీలూ మౌనంగా ఉన్నాయన్నారు. వాస్తవానికి దేశంలోబిజేపి, జేడియు తప్ప ఎవరూ అంగీక రించడంలేదన్నారు. 50 శాతానికిపైగా జనాభాకు ప్రాతినిధ్యం వహించే పార్టీలు ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాయని గుర్తుచేశారు. దామాషా ఎన్నికల విధానమే ప్రత్యామ్నాయమన్నారు. వరదల్లో సిఎం చంద్రబాబు కష్టపడ్డారని, అయితే సాయం అందించే విషయంలోనూ ఇదే తీరు కనిపించాలన్నారు. పంటలకు పరిహారం తక్కువ గా ఉందన్నారు. ఆదుకునేవిషయంలో ఆచరణ ఉండాలన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో పున రుద్ధరణ జరగలేదన్నారు. మద్యం విషయంలో క్వార్టరు రూ.99 నిర్ణయించారని, అంటే మద్యం ఎక్కువగా తాగించాలనా? అని ప్రశ్నించారు. లడ్డుకు జంతువుల కొవ్వు వినియోగించారని చెప్పడం ఏమిటన్నారు. లౌకికవాదిగా ఉన్న చంద్రబాబు మత రంగు పులిమేలా మాట్లాడటం మంచిదికాదన్నారు. లడ్డులో నాణ్యతలేకుంటే దానిపై ఏమైనా చర్యలు తీసుకోవచ్చన్నారు. విశాక స్టీల్ ప్లాంటు విషయంపై మాట్లాడుతూ ప్రవేటీకరణ చేయబోమని చెబుతున్నారన్నారు. ఏదేమైనా విశాక స్టీలు సమర్ధవంతంగా నడవాలంటే సెయిల్కు అప్పగించాలని చెప్పారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యదా హనీఫ్, జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు ఎస్ కేమాబు, జీవీకికొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటిశ్రీనివాసరావు, ఊసా వెంకటేశ్వర్లు పాల్గన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల సతీమణి పుష్పలీల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని గణేష్ నగర్‌లో వినాయక చవితిని పురష్కరించుకొని పట్టణ ప్రజలకు తోట శేషగిరిరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే సతీమణి పుష్పలీల ముఖ్య అతిధిగా పాల్గొని ప్రజలకు అన్నదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే సతీమణికి కమిటీ సభ్యులు పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 5వేల మంది ప్రజలు పాల్గొన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, దుత్తా బాల ఈశ్వరయ్య, పందిళ్లపల్లి శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి, మద్దిలేటి, రామయ్య, మహేంద్ర, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు, బాలింతలకు సీమంతాలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో జరిపిన గర్భిణీలకు, బాలింతలకు సామూహిక సీమం తాలు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ, ఎంపీ డీవో కే.జలాజాస్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం ప్రతినెల తప్పనిసరిగా అందిస్తున్నట్టు తెలిపారు. గర్భిణీలు గర్భం ధరించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి ఈ సందర్భంగా తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారంలో పలు రకాల వంట పిండి పదార్థాలను తయారు చేసుకుని పౌష్టిగా ఆహార మహొూత్సవ కార్యక్రమంకు పిండి వంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగ న్వాడి కేంద్రంలో పౌష్టికాహారం వాటి గురించి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కే.మల్లేశ్వరి అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో చక్కని విద్యతో పాటు ఆటపాటలతో విద్య అందిస్తారని మరోసారి గుర్తు చేశారు. ప్రతినెల పిల్లల బరువును తీయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి, కామేపల్లి సెక్టార్ సూపర్వైజర్లు భారతి, విజయ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రహదారి వెంబడి పిచ్చిమొక్కల తొలగింపు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చెర్లోపల్లి పంచాయతీలో అరివేముల ఎంపిటిసి, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య సూచనలతో సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి అధ్వర్యంలో గురువారం రహదారుల వెంబడి పిచ్చిమొక్కల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని చెర్లోపల్లి, ఏకునాంపురం, తమ్మకుంట గ్రామాల్లో రహదారుల వెంబడి పాఠశాలల ఆవరణలో పిచ్చిచెట్లు తొలగించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన సహకారంతో గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించేందుకు అదేవిధంగా గ్రామపంచాయతీలో స్వచ్ఛతాహిసేవ కార్యక్ర మంలో భాగంగా రహదారుల శుభ్రత మురుగునీరు నిల్వలు లేకుండా చూడటం గ్రామాల్లో మొక్కలునాటి పెంచి సంరక్షించడం కార్యక్రమాలను చేపట్టి అన్నిరంగాల్లో చెర్లోపల్లి గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దను న్నట్లు పంచాయతీ ప్రజలు స్వచ్ఛతా కార్యక్రమాలకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకట స్వామి, పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు, గ్రామ రెవెన్యూఅధికారి గురుప్రసాద్, నాయకులు మాదినేని తిరపతయ్య, గుజ్జుల తిరపతయ్య, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్ తెలిపారు. మండలంలో ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు రెండవ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక విద్యకు విఘాతంగా మారిన 117 జిఓను రద్దు చేయాలని, పాఠ శాలలో రెండు మీడియంలు కొనసాగించాలని, ప్రతీ హై స్కూల్‌కి ప్రధానోపాధ్యాయుని పోస్ట్ మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా పని సర్దుబాటులో ఇబ్బందులు తొలగించాలని, సీనియర్ టీచర్లకు న్యాయం చేయాలని వారు కోరారు.

మండలంలో హజీపురం కిష్టంపల్లి, దొడ్డి చింతల, సీతారాంపురం, చిన్న ముప్పల్లపాడు, వీరా రామపురం, రామయపల్లి, నందనవనం, ఉమ్మనపల్లి, గొల్లపల్లి తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హనుమంతుని పాడు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవి సుబ్బయ్య, పాకల శ్రీనివాసులు, మండల నాయకులు కుడారి రామమోహన్, గాలి శ్రీకాంత్, కనిగిరి జోన్ నాయకులు యస్ఈ సాల్మన్, పొట్టేండ్ల మాలకొండయ్య, హజరత్ రెడ్డి, జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# 611 పనులకు ఖర్చు చేసిన నిధులపై సామాజిక తనిఖీల ప్రజావేదిక

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలో 2023 ఏప్రిల్ నెల 1వ తేదీ నుంచి 2024 మార్చి 31 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 611 పనులకు గాను 14 కోట్ల 45 లక్షల 43 వేల 274 రూపాయల ఖర్చుపై గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో డ్వామా పిడి అర్జున్ రావు ఆధ్వర్యంలో ప్రజా వేదిక నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిఆర్పీలు గ్రామపంచాయతీల వారిగా చేసిన పను లపై సామాజిక తనిఖీల నివేదికలు అందజేశారు. ప్రతి గ్రామంలో చేసిన పనుల కొలతలలో తేడాలున్నట్లు డిఆర్పీలు చదివి వినిపించడంతో డిఆర్పీ లు తనిఖీలలో ఒకే రకమైన తేడాలను వెల్లడించడం పట్ల ఆయన డిఆర్పీ లపై అసహనం వ్యక్తం చేశారు. పలు పంచాయతీల్లో పనులు చేయ కుండానే బిల్లులు చెల్లించడం మొక్కలు లేకుండానే బిల్లులు చెల్లించడం ఏమిటని జిల్లా విజిలెన్స్ అధికారి ఝాన్సీ రాణి ప్రశ్నించారు. కొలతలలో తేడాలు పనులు చేయకుండానే ఎక్కువ మందికి బిల్లులు చెల్లించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు రికవరీలు విధించారు. ఏపీ డి నిర్మలాదేవి, ఎంపీడీవో ఏ శ్రీనివాసమూర్తి, ఏపీవోలు బులెనరావు, శ్రీనివాసులురెడ్డి, ఎస్ఆర్పి మూర్తి ,డిఆర్పీలు ,టెక్నికల్ అసిస్టెంట్లు ,ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు పాల్గొన్నారు .

# ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 74వ జన్మదిన వేడుకలు మంగళవారం జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ భారీ జన్మదిన కేకును బిజెపి నాయకులు, అభిమానుల సమక్షంలో కట్ చేసి పంచిపెట్టారు. నవభారత నిర్మాణం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అహర్నిశలు ప్రజల కోసం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఆకలి చావులు ,పేదరికం, అవినీతి లేని నవభారత నిర్మాణమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం అని పేర్కొన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం బిట్స్ కాలేజీలో పేద విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో కిసాన్ మోచ నాయకులు చంద్రశేఖర్ మాకినేని ప్రతాప్ సింహ, స్రవంతి, తోట శ్రీనివాసులు, సుబ్బారావు, డి రమణారెడ్డి, భార్గవ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐగా కె.మాధవరావు బాధ్యతలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా గురువారం కె.మాధవరావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అట్టహాసంగా 'అన్న క్యాంటీన్' ప్రారంభం

'అన్న క్యాంటీన్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 2వ విడతలో 75 అన్న క్యాంటీన్ లను గురువారం సాయంత్రం ప్రారంభించింది. 2వ విడతలో భాగంగా గిద్దలూరు పట్టణంలో "అన్న క్యాంటీన్" ప్రారంభోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి, ప్రజలకు భోజనం వడ్డించి అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ప్రజలతో పాటు కలిసి వారు భోజనం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడతలో 100, రెండవ విడతలో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించటం జరిగింద న్నారు. పేదల ఆకలి తీర్చి వారికి అన్నీ విధాలుగా అండగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్రంలోనూ గిద్దలూరు పట్టణంలోనూ అన్న క్యాంటీన్ లను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాసు, మండల రెవిన్యూ అధికారి ఆంజనేయ రెడ్డి, టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, మార్తాల సుబ్బారెడ్డి, కటికే యోగానంద్, బండ్లమూడి ఆంజనేయులు, పట్టణ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ల ప్రతాప్‌రెడ్డి, ఎన్డీయే కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# నేటి గ్రామసభకు హాజరుకానున్న మంత్రి గొట్టిపాటి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: టిడిపి - కూటమి ప్రభుత్వం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి వంద రోజులు గడిచిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించేందుకు నేడు మిన్ని కళ్ళు లో జరగనున్న గ్రామ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరుకానున్నారని ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై తమ వినతులను మంత్రికి అందజేసుకోవాలని ఈ కార్యక్రమానికి మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు, హాజరుకావాలని బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు





# రెడ్‌క్రాస్ సేవలు విస్తృతం కావాలి

## ఒంగోలులో బ్లడ్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా

ఒంగోలు, మేజర్‌న్యూస్: కొత్త కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న రెడ్ క్రాస్ నూతన బ్లడ్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారీయా రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ హెూదాలో గురువారం ఉదయం సందర్శించారు. వారిని రెడ్ క్రాస్ చైర్మన్ ప్రకాష్, మేనేజింగ్ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. మొదటగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు సర్ హెన్రీ డోలాల్ట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బ్లడ్ సెంటర్ ఏర్పాటుకు గత కొన్నేళ్లుగా చేసిన కృషిని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా చైర్మన్ ప్రకాష్, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్‌లోని మూడు కోట్ల ఆధునిక పరికరాలను, వాటి పనితీరును బ్లడ్ సెంటర్ మెఫికల్ ఆఫీసర్ సిబ్బంది వివరించారు. అనంతరం రెడ్‌క్రాస్ ఒక ఎకరా ప్రాంగణం మొత్తం పరిశీలించారు. బ్లడ్ సెంటర్‌కు వచ్చేందుకు మున్సిపల్ ఫిల్టర్ బెడ్ నుండి మరో మార్గాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అందుకు కావలసిన ఆదేశాలను కమీషనర్ ఇస్తామని తెలిపారు. రెడ్‌క్రాస్ ఎదుర్కొంటున్న నిధుల కొరత గురించి మేనేజింగ్ కమిటీ తెలియచేయగా వెంటనే రెడ్ క్రాస్ మెంబర్షిప్ డ్రైవ్ నిర్వహిస్తానని అలాగే మైనింగ్ చెస్ నుండి సిఎస్ఆర్ నిధుల కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సిఈఓ, సెక్రటరీ లోకేశ్వర రావు, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డా. వెంకటేశ్వరరెడ్డి, కోశాధికారి రాఘవ, మేనేజింగ్ కమిటీ సభ్యులు బివి రెడ్డి, కత్తి శ్రీనివాసరావు, శ్రీరాం రెడ్డి, ప్రసన్న రాజు, జనార్ధన్, ఇక్బాల్ నాయంతుల్లా బాషా, పవన్, మారెళ్ల సుబ్బారావు, మెడికల్ ఆఫీసర్ కృష్ణ ఏఓ సుధాకర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ మార్కెట్‌లో మహిళా ఉత్పత్తులు

## సందర్శించిన నగర కమిషనర్ వెంకటేశ్వరరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ :నగరంలోని కొత్త కూరగాయల మార్కెట్ దగ్గర, మెప్మా మహిళా మార్ట్ ముందు గురువారం ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను ఒంగోలు మున్సిపల్ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, మెప్మా పిడి తేళ్ళ రవికుమార్ సంయుక్తంగా సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మెప్మా అర్బన్ మార్కెట్‌కు సరియైన స్థలం, స్థిరమైన తేది నిర్ణయించి, ముందస్తు ప్రచారం ఇచ్చి, క్రమం తప్పకుండ కొనుగోలుదారులకు ప్రయోజనకరంగాను, ఉత్పత్తిదారులకు మేలుకరంగాను అర్బన్ మార్కెట్ నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉత్పత్తిదారులైన మహిళలతో మాట్లాడి వారిని అభినందించారు. పీడీ, మెప్మా మాట్లాడుతూ మహిళా ఉత్పత్తులకు విస్తృత స్థాయి మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు మెప్మా అర్బన్ మార్కెట్, ఈ మార్ట్, మహిళా మార్ట్ వంటివి నిర్వహించడం జరుగుతుందని, మహిళలు తయారు చేసే ఉత్పత్తులను బ్రాడ్ గా 1) వస్త్రా 2) కథ 3) ఆభరణ 4) ఆహా అని నాలుగు రకాలుగా వర్గీకరణ చేసి అమ్మకాలు సాగిస్తున్నట్లు తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో అన్ని పట్టణాలలో అర్బన్ మార్కెట్ ప్రతి నెల నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉత్పత్తిదారులైన మహిళలను కమీషనర్, పీడీ ఇరువురు అభినందించారు. గత సంవత్సరం సెప్టెంబర్ 23 నుండి నిర్వహించబడుచున్న మహిళా మార్ట్‌ను సందర్శించి మరింత అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎంఎం డొక్కా చిన కొండయ్య, సీ.ఓలు మరియమ్మ, రూపాలక్ష్మి, రమణమ్మ, రాజేశ్వరి, రత్నకుమారి, రవీందర్, సుబ్బారావు, మైమున్నిసా, మాధవి, సుజారాణి, మహిళా మార్ట్ కమిటీ సభ్యులు మరియు అందరూ రిసోర్స్ పర్సన్స్, ఎస్‌హెచ్ జి. మహిళలు పాల్గొన్నారు.

# ప్రకాశం కాంగ్రెస్ అధ్యక్షునిగా షేక్ సైదా ప్రమాణస్వీకారం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షునిగా షేక్ సైదా ప్రమాణ స్వీకారం చేశారు. ఒంగోలులోని డిసీసీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ పెద్దల సమక్షంలో జిల్లా పగ్గాలు చేపట్టారు. ముందుగా ఒంగోలు పట్టణం రంగారాయుడు చెరువు వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సాయి బాబా గుడి వద్ద నుండి గద్దలగుంటలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు జిల్లా వ్యాప్తంగా తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బారి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు పాలపర్తి విజేష్ రాజ్, కైపు వెంకట కృష్ణా రెడ్డి ఏర్పాటు చేసిన గజ మాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పార్టీ ఆఫీసులో జరిగిన మీటింగులో మాజీ రాజ్యసభ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన అధికార ప్రతినిధి నర్రెడ్డి తులసిరెడ్డి షేక్ సైదా చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో షేక్ సైదా మాట్లాడుతూ తనకు ఇంత కీలక బాధ్యతకు అప్పచెప్పి పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన మీద పెట్టిన బాధ్యతకు పూర్తిగా తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా నరెడ్డి తులసి రెడ్డి, మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిది షేక్ మస్తాన్ వలీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశంలు పాల్గొన్నారు. తులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో షర్మిలాని ముఖ్యమంత్రిగా అలాగే కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. దీని కోసం కాంగ్రెస్ శ్రేణులు అన్ని గ్రామ స్థాయి నుండి కష్టపడి రానున్న రోజుల్లో పనిచేయాలి అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి షేక్ మస్తాన్ వలి, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, ఒంగోలు నగర అధ్యక్షులు తుర్కపల్లి నాగలక్ష్మి, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాలపర్తి విజేష్ రాజ్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, రైతు సంఘం నాయకులు చుండూరు రంగారావు, సీపీఐ వెంకట రావు, మైనారిటీ సంఘం నాయకులు షేక్ రఫీ, లోక్ సత్తా పార్టీ నాయకులు రఫీ, చిలకలూరిపేట కాంగ్రెస్ నాయకులు రాధా కృష్ణ, ప్రకాశం జిల్లా నాయకులు కాంగ్రెస్ నాయకులు ఉద్దండి మల్లికార్జున, ఉంగరాల శ్రీను, బొడ్డు సతీష్, ప్రసన్న రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్, దరణాసి రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి, జిల్లా ఉపాధ్యక్షుడు నాయాబ్ రసూల్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కైపు కృష్ణా రెడ్డి, బాల కృష్ణ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేహన్న భాను, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల చంద్ర నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎక్స సర్వీస్ మెన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుమల నాయుడు, రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనతో దేశం సుభిక్షం : యోగయ్య యాదవ్

## మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఏఎస్పీ శ్రీధర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశ ప్రధాని నరేంద్రమోడి పుట్టినరోజు సందర్భంగా ఇందిరా ప్రియ దర్శిని లా కళాశాలలో బిజెపి యువ మోర్చా ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రకాశం జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీధర్ రావు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్యయాదవ్ మాట్లాడుతూ నరేంద్ర మోడి పాలనలో దేశం సుభిక్షంగా ఉందన్నారు. ప్రజా నాయకుడ్నీ మనకి ఇచ్చిన ఆయన తల్లికి ప్రతీ భారతీయుడు పాదాభివందం చేయాలన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడి పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తం అందించడం వలన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పి. దామోదర్, డా. కొమ్మి నరసింహారావు, సి.వి రామకృష్ణారావు, సుంకర సాయి బాబా, పి.వి శివారెడ్డి, రవిశంకర్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సైగా వెంకటేశ్వర నాయక్ బాధ్యతలు



కొమరోలు, మేజర్‌న్యూస్: కొమరోలు ఎస్సైగా వెంకటేశ్వర నాయక్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో అర్ధవీడు, మార్కాపురం మండలాలలో పనిచేసి ప్రస్తుతం విఆర్‌లో ఉన్న ఆయనకు ఉన్నతాధికారులు కొమరోలుకు బదిలీ చేయటంతో నేడు బాధ్యతలు చేపట్టినట్టు ఆయన తెలియజేశారు. మండల ప్రజలతో మమేకమై, సిబ్బంది సహకారంతో, మండల ప్రజా ప్రతినిధులను కలుపుకొని, మండల శాంతిభద్రతలను పరిరక్షిస్తానని ఆయన తెలియజేశారు.

## ఎస్సైగా బ్రహ్మనాయుడు బాధ్యతలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల ఎస్ఐగా బి.బ్రహ్మనాయుడు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో గిద్దలూరు, నాగులుప్పలపాడు, కేకేమెట్ల పొన్నలూరు, ఎస్ఐగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం విఆర్ నుంచి ఎస్పీ ఆదేశాల మేరకు నేడు తర్లుపాడు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు మండలంలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకుంటా అని అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు

## వెన్నంపల్లిలో చోరీ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముక్తాపురం గ్రామపంచాయతీ వెన్నంపల్లి గ్రామంలో రాయపాటి భాస్కర్ రెడ్డి ఇంట్లో బుధవారం రాత్రి చోరీ జరగడంతో సంఘటన స్థలాన్ని స్థానిక సీఐ రామకోటయ్య గురువారం పరిశీలించారు. గృహ యజమానులు ఇంట్లో లేని సమయంలో దొంగలు గృహంలోని 80 వేల నగదు, నాలుగు తులాల బంగారును అపహరించినట్లు భాస్కర్ రెడ్డి పోలీసులు దృష్టికి తెలియజేయడం జరిగింది. ఫిర్యాదు విషయం తెలుసుకున్న గిద్దలూరు సిఐ రామకోటయ్య సంఘటన స్థలానికి వెళ్లి చోరీ జరిగిన పరిస్థితులను పరిశీలించి, గృహస్థులతో వివరాలు సేకరించడం జరిగింది. పూర్తి వివరాలు పోలీసు విచారణలో తెలియాల్సి ఉంది. సీఐ వెంట స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 2025 మార్చిలోగా గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి: హౌసింగ్ ఏఈ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని 2019-2024 మధ్యకాలంలో మంజూరైన గృహాలను ప్రతి ఒక్క లబ్ధిదారుడు గృహ నిర్మాణం పూర్తి చేసుకోవాలని కూటమి ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రజల శ్రేయస్య ముఖ్యమని భావించి లబ్ధిదారులకు మంచి సదవకాశం కల్పించింది. ఈ సందర్భంగా మండల హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ మండలంలో మొత్తం 918 గృహాలు మంజూరైనవని ఇందులో 515 గృహాలు పూర్తయినవని, 145 గృహాలు అసలు మొదలు పెట్టలేదని, బేస్ మట్టం లెవెల్ 167 గృహాలు, రూఫ్ లెవెల్ 63మంది లబ్దిదారులు, లింటిల్ లెవెల్ 18 మంది లబ్ధి దారులు అసంపూర్తిగా ఉన్న గృహలబ్దిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అసంపూర్తిగా ఉన్న గృహాలు పూర్తి చేసుకున్నట్లయితే వారికి రావాల్సిన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మండలంలోని ప్రతి గృహ లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో స్వచ్ఛత హి సేవ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల నందు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండు 2024 తేదీ వరకు 15 రోజులు స్వచ్ఛత హి సేవ 2024 క్రింద ప్రధానమంత్రి పిలుపు మేరకు వ్యవసాయ ఇంజనీరింగ్ విద్యార్థులు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు ఈ కార్యక్రమంలో మొదటి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమం రెండవ రోజున కాలేజీ ప్రాంగణములో ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ ఏరివేత కార్యక్రమమును చేపట్టారు మూడవరోజు కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్ మాట్లాడుతూ ప్రజలు ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ సింగిల్ యూస్ ప్లాస్టిక్కు దైనందిన జీవితంలో ఉపయోగించటం వలన నేల నీరు గాలి కాలుష్యా నికి గురి అవుతుంది. ఈ సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ వలన రాబోయే తరాలు భూతాపం పెరగటం వలన చాలా ఇబ్బందులు పడతారని చెప్పారు ఇప్పటినుంచైనా ఈ సింగిల్ ప్లాస్టిక్ వాడకం వీలైనంతవరకు తగ్గించాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వారి గ్రామ ప్రజలకు కూడా తెలియజేయాలని విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు కళాశాల లోపల బయ ట సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ ను ఎరివేసి జాగ్రత్తగా వేరు చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు డాక్టర్ కే లావణ్య, డాక్టర్ డి విజయ్ కుమార్, కళాశాల బోధనా సిబ్బంది డాక్టర్ కే కృపావతి, డాక్టర్ ఎన్ అశోక్ కుమర్, డాక్టర్ ఏ అశోక్ కుమార్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# చిరుజల్లుకే చిత్తడిగా మారినా విఐపి రోడ్డు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో పశువుల హాస్పిటల్ నుండి మండల పరిషత్, ప్రభుత్వ హాస్పటల్, ఎన్ఎస్‌పి కార్యాలయం, విద్యుత్ కార్యాలయం, కామేపల్లివారిపాలెం గ్రామానికి వెళ్లే ప్రధాన విఐపి రహదారి కొద్దిపాటి వర్షం పడితే చిత్తడి చిత్తడిగా మారి మాగానిని తలపిస్తున్నది. ప్రభుత్వాలు ఎన్ని మారినను సంతనూతలపాడులోని ఈ విఐపి రహదారి దుస్థితి మారలేదు. వర్షం పడితే ఈ రహదారి చిత్తడి చిత్తడిగా మారిపోతున్నది. ఈ రహదారికి రెండు వైపులా ఉంటున్న ప్రజలు దీనివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిపాటి వర్షం పడిన రహదారి నీటి మయంగా మారిపోతున్నది. ముఖ్యంగా రహదారికి రెండు వైపులా సైడ్ కాలువలు లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపైనే నిలిచిపోతున్నది. నియోజకవర్గ కేంద్రమైన సంతనూతలపాడులో ప్రధాన ఈ విఐపి రహదారికి మోక్షం ఎప్పుడు అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇకనైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ వీఐపీ రహదారికి మోక్షం కల్పించి ప్రజల ఇక్కట్లను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దోర్నాల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో సీడీపీవో ఎం.పద్మావతి, సెంటర్ ఫర్ వరల్డ్ సోలిడారిటీ (సీడబ్ల్యూఎస్) సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు దోర్నాల మండలం, వై చెర్లోపల్లి పంచాయితీ, బంధంబావి అంగన్వాడీ కేంద్రం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింత లు, చిన్నపిల్లల తల్లులు, చిన్నపిల్లలు పాల్గొనగా మొదటి 1000 రోజుల ప్రాధాన్యత గురించి మాట్లాడారు. గర్భిణీగా ఉన్నప్పటి నుంచే పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ముఖ్యంగా మన చెంచు గిరిజనులకు బాల సంజీవిని కిట్స్ ప్లస్ అందజే స్తుందని వినియోగించుకోవాలని తెలియ చేయుట జరిగిం ది. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూఎస్ సంస్థ కమ్యూనిటీ మొబ లైజర్ కే.బాలరాజు, పుష్పలత, అంగన్వాడి వర్కర్స్ వై.సుబ్బ మ్మ, మల్లమ్మ, స్వరాజ్యం, కాశీ భాయ్, వెంగమ్మ పాల్గొన్నారు.

# చెంచు గిరిజన విద్యార్థులకు ఆటో సౌకర్యం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని బయన్న స్వామి గూడెంకు చెందిన చెంచు గిరిజన పిల్లలు నాలుగు కిలోమీటర్ల కాలినడకన వెళ్ళవలసి వచ్చింది. ఈ మధ్యకాలంలో అధికారులు పర్యటించారు. అధికారులు స్పందించి ఆర్డిటి వారి సహకారంతో బయన్న స్వామి గూడెం నుండి చిన్న దోర్నాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు నడిచి వస్తున్నా విద్యార్థులకి ఆర్‌డిటి వారి సహాయంతో ఆటోను ఏర్పాటు చేయడానికి మండల విద్యాశాఖాధికారి మస్తాన్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృషి చేసి బయన్న స్వామి గూడెం విద్యార్థుల తల్లిదండ్రులుతో సమావేశం ఏర్పా టు చేసి తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌డిటి వేమయ్య, మల్లిఖార్జున రెడ్డి, చార్లెస్, గూడెం ప్రజలు పాల్గొన్నారు.

# బోర్లు పరిశీలన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో భూగర్భ జలాలు ఎండిపోయి, కొన్నిచోట్ల మోటర్లు మం˘మ్మత్తులకు గురై నీటి కొరత ఏర్పడటంతో ఎర్రగొం డపాలెం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నవ కిషోర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ భ్రమరాంబికా దేవి, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, స్థానిక ఎస్సీ పాలెం లోని బోర్లనుపరిశీలించారు. చేశారు, ఎస్సీ పాలెం లోని మూడు బోర్లనుపరి శీలించారు, భూగర్భ జలాలు ఎండిపోవడంతో నూత నంగా ఎన్ని పైపులు వేసినప్పటికీ నీరు తక్కువగా వస్తుండటంతో స్థానికులు నీటి కోసం తీవ్ర ఇబ్బం దులు పడుతున్నట్లు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ క్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ మరమ్మ త్తులు చేయించి నీటిని అందించడానికి ప్రయత్ని స్తామని తెలి యజేశారు, అదేవిధంగా ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌కు వెళ్లే దారిలో గల రెండు బోర్లను పరిశీలిం చారు. నూతనంగా ఎస్సీ మాల పాలెంలో వేసిన బోర్‌ను పరిశీలించి పైపులైను వేయిం చినట్లయితే కొంతమేర నీటి కొరత తగ్గుతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం ఆర్డబ్ల్యూఎస్, డిఈ నవ కిషోర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, భ్రమరాంబికా దేవి, గ్రామ సచివాలయ సిబ్బంది శేషిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 108 మరియు104 వాహనాల్లో పైలట్స్, డ్రైవర్లుకు దరఖాస్తులు



వేమూరు,మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ పరిధిలోని అంబులెన్స్‌లో డ్రైవర్లు (పైలెట్లు)గా పనిచేయుటకు ఆహ్వానిస్తున్నట్లు బాపట్ల 108 జిల్లా మేనేజర్ పి.బాలకృష్ణ ఒక ప్రకటన లో తెలిపారు డ్రైవర్, పైలట్ అర్హత: తప్పనిసరి 10వ తరగతి ఉత్తీర్ణత, హెవీ లైసెన్స్, 35 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు కలిగి ఉండాలి.

## వరద బాధితులకు దుప్పట్లు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ వరదబాధితులకు పంపిణీ చేసేందుకు 100 దుప్పట్ల పంపిణీ కార్యక్రమంను ఎమ్మెల్యే శాసనసభ్యులు నరేంద్రవర్మరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ ,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,షేక్ బాజి ,ఇబ్రహీం, జానీ బాష , పఠాన్ కరిముల్లా,షేక్ గౌస్, నూరుల్లా ఖాన్ ,అజీమ్ బాబు,బాష పాల్గొన్నారు.

## స్టూడెంట్స్ కిట్లు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని పలు ఎంపీపీ స్కూల్లో స్టూడెంట్స్ కిట్లు పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. పెదగొల్లపాలెం పంచాయతీలోని యరంవారిపాలెం, పెరలిపాడు ఎంపీపీ స్కూల్ ల విద్యార్థులకు ఎస్ఎస్ఎస్ కార్యాలయం ఏపిసి సిహెచ్ లక్ష్మీకుమారి చేతుల మీదగా స్టూడెంట్స్ కిట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ మోజెస్ ,కర్లపాలెంఎంఈఓ -2 విజయశ్రీ పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద దోర్నాల్లో ఈనెల 20వ తేది వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005 పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమం మండల స్థాయి అధికారులకు, రైతులకు మధ్యాహ్నం 2.30 గంటలకు ఎంపీడీఓ ఆఫీస్, దోర్నాల నందు నిర్వహించడం జరుగుతుంది. అందరు అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని తెలియచేశారు.

# త్రిపురాంతకంలో బయటపడిన 'వీరగల్లు' శిలలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని త్రిపురాంతకం గ్రామంలో నూతనంగా రెండు 'వీరగల్లు' శిలలు బయల్పడినవి. ఊరికి ఆగ్నేయభాగాన 'ఉప్పలగుట్ట' శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలోని నక్కా శివారెడ్డి అను వ్యక్తి తన పొలము బాగుచేయుచుండగా ఈరెండు "వీరగల్లు" శిల్పాలు పొలంగట్టు లో మట్టిలో కూరుకొని ఉండగా,వాటిని బయటకు తీయడం జరిగింది. ఈ రెండు "వీరగల్లు"లు పురాతన కాలానికి చెందినవి. "వీరగల్లు"లు వీరత్వానికి చిహ్నంగా ఏర్పాటు చేస్తారు. వివిధ కారణాలద్వారా, మరణించిన వీరుని గుర్తుగా, గ్రామస్తులు లేక కుటుంబ సభ్యులు ఈ "వీరగల్లు" శిలలు ఏర్పాటు చేస్తారు. ఈ రెండు "వీరగల్లు"లు రాష్ట్రకూట శైలి, 8,9,శతాబ్దాల నాటివిగా గుర్తింపబడ్డాయి. మొదటి శిల్పం




కొప్పుతో ఉన్న వీరుని చేతిలో పదునైన బరిసె శతృవులు లేదా జంతువులపైకి ఎక్కుపెట్టినట్లు గా ఉన్నది.ఇది పురుష"వీరగల్లు". నడుముకు చురకత్తి ఉండి మెడలో హారం,చెవులకు కుండలాలు ధరించి ఉన్నత లక్షణాలు కన్పడు తున్నవి.

ఈ వీరుడు యుద్ధంచేస్తూ లేక మృగాలతో పోరాడుతూ మరణించి ఉండవచ్చు. రెండవశిల్పం పొడవైనకాళ్ళతో కన్పిస్తున్న రెండవ "వీరగల్లు" శిరసు వరకు విరిగిపోయి ఉన్నది. ఇదికూడా పురాతన శిల్పమే.పదునైన ఆయుధం తో పులితో పోరాడుతున్నాడు. ఇది ఒక "పులివీరగల్లు". పురుషశిల్పం. పులితో పోరా డుతూ ప్రాణాలు వదిలి ఉండవచ్చు. చారిత్రకమైన త్రిపురాంతక క్షేత్రమందు అనేక "వీరగల్లు" శిల్పాలు ఉన్ననూ,ఆలయానికి షుమారు నాలుగు కిలోమీటర్లదూరంలో కొత్తగా ఈ రెండు "వీరగల్లు" శిల్పాలు బయల్పడటం ప్రజల్లో చర్చనీయాంశమైనది.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తల్లిపాలలో పోషకాలు ఉంటాయని తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం ఆరోగ్యవంతమని ఐసిడిఎస్ సూపరవైజర్ దేవకృపా వరం అన్నారు. గురువారం మండలంలోని అరివేముల అంగన్వాడీ కేంద్రం నందు పోషణమాస ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వలన బిడ్డ ఆరోగ్యకరంగా శక్తివంతంగా ఉంటారని అన్నారు. అదేవిధంగా పాలు, పండ్లు, ఆకుకూరలు, కోడిగుడ్లు తీసుకోవాలని వాటిలో పోషక పదార్థాలు ఎక్కువగా ఉంటాయని సున్నా నుండి 5సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిపాలు పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధా రుక్మిణమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా డి.వి.ఎస్ నారాయణ బాధ్యతలు స్వీకరణ



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం నూతన మున్సిపల్ కమిషనర్‌గా డివిఎస్ నారాయణ రావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలిపారు. అలాగే దోమల వల్ల కలిగే డెంగ్యూ, మలేరియా, లాంటి విషజ్వరాలు రాకుండా ప్రత్యేక దృష్టి పెడతా నని తెలిపారు. పట్టణంలో మురికివాడ లాంటి పలు సమస్యలు ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకొనిరావాలని కోరారు.

## జాతీయ కోడింగ్ వారోత్సవం సందర్బంగా క్విజ్ పోటీలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ :జాతీయ కోడింగ్ వారోత్సవాన్ని పురస్కరిం చుకుని దామచర్ల సక్కు బాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఒంగోలులో ప్రత్యేకంగా క్విజ్ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో డిగ్రీ విద్యార్థి నులు సాంకేతిక పరిజ్ఞానంపై తమ అవగాహనను మెరుగుపరచు కోవడానికి అద్భుతమైన అవకాశం కల్పిం చబడింది. ఈ క్విజ్ పోటీలు సెప్టెంబర్ 19న కళాశాల ఆవరణంలో ఉదయం 11:00 గంటలకు ప్రారంభం అయ్యాయి. విద్యార్థినులు గ్రూపులుగా పాల్గొని, టెక్నాలజీ, కోడింగ్, కంప్యూటర్ సైన్స్ అంశాలపై తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో విజేతలకు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి యు.సరళచే బహుమతులు అందజేయబడ్డాయి. జాతీయ కోడింగ్ వారోత్సవం ద్వారా విద్యార్థినుల్లో కోడింగ్ పట్ల ఆసక్తిని పెంపొ ందించి, వారి సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.కళ్యాణి, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినుల భవిష్యత్తుకు ప్రాధాన్యంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు యు.సరళ, వై.సుష్మ, ఏమ్.హేమ, వై. పావని, ఇతర అధ్యాపక వర్గం సహకారాన్ని అందించారు.

## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు : సిఐ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయ పరిధిలోని గ్రామాల ప్రజలు ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా నడుచుకొని ప్రజలంద రుపోలీసులకు సహకరించాలని అలాకాకుండా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడి ఆ సాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే శాఖపరంగా చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకొని కేసులు నమోదు చేసే విషయంలో వెనుకాడబోమని త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.ఆసాన్ అన్నారు. మండల కేంద్రమైన త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ అసాన్ అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలు నడపాలని సిఐ కోరారు కాగా వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ వాహనానికి సంబంధించిన అన్ని కాగితాలు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తామని కఠినంగా వ్యవహరిస్తామని కూడా ఆయన అన్నారు. అదేవిధంగా వాహనాలపై అక్రమంగా మధ్యము గంజాయి వంటి మత్తు పదార్థాలు తరలించిన కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తున్న పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారి విషయాలను పోలీసులకు తెలియజేస్తే తెలియజేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వారికి ఎలాంటి ఇబ్బందులు కూడా ఉండవని ఆయన అన్నారు.

## 21న విద్యార్థులకు ఆటలు పోటీలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 21 తేదీన సంతనూతలపాడు హైస్కూల్లో మండల స్థాయిలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలకు సంబంధించి అండర్ 14, అండర్ 17 విద్యార్థిని విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించనున్నట్టు హైస్కూల్ ఇన్చార్జ్ హెచ్ఎం ఎన్.ఉమామహేశ్వరి, పీడీలు బి.శ్రీనివాస్ రెడ్డి, కే.మల్లికా రాణిలు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇందులో భాగంగా గురువారం స్థానిక హైస్కూల్లో మండల స్థాయి ఆటల పోటీలకు సంబంధించి హెచ్ఎం ఉమామహేశ్వర అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.

ఖోఖో, కబాడీ, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీ బాల్, చెస్సు, యోగ తదితర పోటీలను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో నిర్వహించనున్నట్టు వారు పేర్కొన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన టీమ్‌లు త్వరలో జరిగే నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధించనున్నట్టు వారు తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలకు సంబంధించి ఆయా అండర్ 14, అండర్ 17కు చెందిన బాల, బాలికలు 21న సంతనూతలపాడు హైస్కూల్లో జరిగే మండల స్థాయి ఆటల పోటీల్లో పాల్గొనవలసిందిగా వారు కోరారు. వివరాలకు సంతనూతలపాడు హైస్కూల్ పిడి బి.శ్రీనివాస్‌రెడ్డి, మొబైల్ నెంబర్ 9849118472ను సంప్రదించాలని కోరారు.

## నేడు ఇరిగినేని తిరుపతి నాయుడు 86వ జయంతి



పామూరు, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే దివంగత ఇరిగినేని తిరుపతి నాయుడు 86వ జయంతి వేడుకలు నేడు నిర్వహిస్తున్నట్లు ఇరిగినేని కుటుంబ సభ్యులు తెలిపారు. పామూరు మండలంలోని మోపాడు గ్రామంలోని ఇరిగినని ఘాట్ వద్ద తొమ్మిది గంటలకు బొట్లగూడూరులో గ్రామంలో ఉన్న విగ్రహం వద్ద తొమ్మిదిన్నరకు జయంతి వేడుకలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు హాజరుకానున్నారు. మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయ కులు కార్యకర్తలు ఇరిగినేని అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని ఇరిగినేని తిరుపతినాయుడు జయంతిని విజయవంతం చేయాలన్నారు.



## చెకుముకి సైన్స్ సంబరాల కరపత్రం, వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మార్కాపురం, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలకు చెందిన వాల్ పోస్టర్ మరియు కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం శ్రీ విద్య కోచింగ్ సెంటర్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 25వ తేదీన బుధవారం అన్ని పాఠశాలలలో 8,9,10 తరగతుల విద్యార్థినీ విద్యార్థులు ఈ చెకుముకి సైన్స్ సంబరాలకు హాజరు కావాల న్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు చక్కిలం శ్రీధర్, గుండాల ముక్తేశ్వరరావు, ఓబీనబోయిన రామాంజనేయులు, ముతకపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బాలయోగి, దుర్గ భవాని, మల్లికార్జున పాల్గొన్నారు.

## పువ్వాడి వెంకటేశ్వర్లును కలిసిన బొల్లా



పామూరు, మేజర్‌న్యూస్: కాలికి స్వల్ప గాయం తగిలి కర్నూలులోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లును టిడిపి యువ నాయకులు లక్ష్మి నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు కలిశారు. గురువారం కర్నూలులోని పువ్వాడి వెంకటేశ్వర్లు నివాసంలో కలిసి కాలికి స్వల్ప గాయం తగిలిన విషయంపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఒకటవ ప్రాదేశిక మాజీ ఎంపీటీసీ సభ్యులు యిర్రి కోటిరెడ్డి, షేక్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## పాఠశాలల్లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు నిర్వహించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అన్ని పాఠశాలల్లో ప్రభుత్వాలు చేపడుతున్న స్వచ్ఛతాహిసేవ కార్యక్రమాలు నిర్వహించాలని ఎంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పిల్లిపల్లి, బోయమడుగుల, చినకొట్టాలపల్లి, వెంకటాయచెరువు పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు పాఠశాల ఆవరణ రికార్డులు ఫర్నీచర్ అదేవిధంగా వంటగదులు ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అదేవిధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాలకు సంబంధించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని వ్యాసరచన, డ్రాయింగ్, ఉపన్యాసాలుపై పోటీపరీక్షలు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులతో కలసి స్వచ్ఛతసేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

కొమరోలు, మేజర్‌న్యూస్: కొమరోలు ప్రభుత్వ ఉన్నతపాఠశాల మైదా నంలో శుక్రవారం మండలస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడాపోటీలు నిర్వహించను న్నట్లు మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఫిజికల్ డైరెక్టర్ విజయకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించు క్రీడా పోటీలు, ఎంపిక అన్నా సమావేశం స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కాశయ్య అధ్యక్షతన జరిగిందన్నారు. ఈ సమావేశంలో అండర్ 14, అండర్ 17 సంబంధించిన బాలబాలికలకు ఏడు విభాగాలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాట్మింటన్, యోగ, చెస్, అథ్లెటిక్స్ విభాగాల్లో ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపికైన క్రీడాకారులు నియోజక వర్గస్థాయి ఆటల పోటీలకు అర్హత సాధిస్తారని, ఆట పోటీల్లో పాల్గొని విద్యార్థులు సంబంధిత పాఠశాల ధ్రువీకరణ పత్రంతో ఆటల్లో పాల్గొనాలని తెలియజేశారు.

## నేడు ఇది మంచి ప్రభుత్వంలో పాల్గొనాలి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏరువా మల్లికార్జునరెడ్డి ఒక ప్రకటనలు తెలిపారు. టీడీపీ కూటమి శ్రేణులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 20వ తేదిశుక్రవారం ఉదయం 10 గంటలకు దోర్నాల పంచాయతీ కార్యాలయం నందు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొంటారన్నారు. దోర్నాల మండలంలోని టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

## 25న వృత్తి విద్య కోర్సుల శిక్షణకు దరఖాస్తులు స్వీకరణ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎండ్లూరు డొంక సమీపంలో ఉన్న నందమూరి తారక రామారావు నైపుణ్యాభివృద్ధి మహిళా సాధికారిక కేంద్రంలో నెలరోజులపాటు మహిళలకు పెయింటింగు, హ్యాండ్ రైడర్, బ్యూటిషన్ కోర్సులపై ఉచితంగా శిక్షణ తరగతులు ఇవ్వనున్నట్లు మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ వై.అంజమ్మ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు హాజరయ్యే ఆసక్తిగల మహిళలు 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. వీరు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో పాటు మూడు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో శిక్షణ కోసం మహిళా ప్రాంగణం కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 8333921346 నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవలసిందిగా వారు కోరారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్ పందిళ్ళ నాగమణి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్వచ్ఛతాహిసేవ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పెదరాజుపాలెం గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ పందిళ్ళ నాగమణి సన్మానించి దుస్తులు బహుకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రధాన భాగస్వాములుగా పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమని అదేవిధంగా ప్రజలు తమ ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రహదారుల వెంబడి పిచ్చిమొక్కలు మురుగునీరు కాలువలు చెత్తాచెదారం లేకుండా చూడాలని శుభ్రత పరిశుభ్రత పచ్చదనంకు ప్రాధాన్యత ఇచ్చి స్వచ్ఛ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందిళ్ళ నాగమణి, కార్యదర్శి సుధాకరరెడ్డి, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అమ్మ ఆశ్రమం వృద్ధులకు నూతన వస్త్రాలు బహుకరణ



మార్టూరు, మేజర్‌న్యూస్: షేక్ నాగూర్ వలి భక్తవత్సల షాపు ప్రారంభించి ఎనిమిది సంవత్సరాలు పూర్తయి తొమ్మిదో సంవత్సరంలోకి ప్రవేశించిన సందర్భంగా స్థానిక అమ్మ ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించి, నూతన వస్త్రాలను బహుకరించారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

# అధికార యంత్రాంగం పారదర్శకంగా ఉండాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: అధికార యంత్రాంగం పారదర్శకంగా, జవాబుదారితనంగ ఉండి, అవినీతి రహితంగా, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం కొరకు, వనరులను వినియోగించుట కొరకు ఈ సమాచార హక్కు చట్టం వచ్చిందని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ వ్యవసాయ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన కార్యక్రమానికి మండల వ్యవసాయధికారి బి.ప్రసాద్ రావు అధ్యక్షతన జరిగింది. చట్టం ఉద్దేశ్యం, చట్ట పరిధులలోకి ఎవరు వస్తారు, ధరకాస్తు రుసుము ఎలా చెల్లించాలి. వివిధ సెక్షన్లల ప్రాధాన్యతలను ఎఓ వివరించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కేవై కీర్తీ మాట్లడుతూ 2005 సంవత్సరంలో పార్లమెంటు, ఆమోదం పొందగా రాష్ట్రపతి ఆమోదం పొందినది. తదుపరి 2009లో అమలులోకి వచ్చిందని, ఎంతో మందికి మేలు చేసే చట్టాల వెనుక, కొంత మంది త్యాగాలు ఉన్నాయి అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, టీడీపీ నాయకులు మానం రమేష్, ఎస్ఐ మల్లికార్జున రావు సీడీపీఓ భారతి, ఎంపీడీఓ యుగ కీర్తి ప్రసాద్, ఏపీఎమ్ సూపర్ వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పామూరు, మేజర్‌న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో బి.సురేష్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం మండలం లోని వగ్గంపల్లి గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి పారిశుధ్యంపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. చెత్తాచెదారాన్ని తొలగించాలన్నారు. మురికి గుంటలలో బ్లీచింగ్ పౌడర్ వేశారు. తడి చెత్త, పొడి చెత్త వేరు విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య, ఈఓపిఆర్డి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి గుత్తి వెం కట రాజగోపాల్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు విద్యా ర్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా పాఠశాలలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞను గురువారం అధికారులు చేపించడం జరిగింది. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పరిశుభ్రతను పాటించి స్వచ్ఛభారత్‌కు సమయం కేటాయిస్తానని పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్, భారతదేశం కోసం కృషి చేస్తానని స్వచ్ఛభారత్ లక్ష్యంగా పని చేస్తామని ప్రతిజ్ఞ పూనడం జరిగింది. అలాగే కార్యక్రమంలో భాగంగా క్లాప్ మిత్రాలు సఫాయి కార్మికులకు ప్రభుత్వం నుంచి వచ్చే ఆయా స్కీమ్‌ల గురించి సిబ్బంది వివరించి తెలియజేయడం జరిగింది మ్యాప్ మై ఇండియా ద్వారా చెత్త దిబ్బలను గుర్తించి వాటిని తొలగించే కార్యక్రమం కూడా చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, మండల కోఆర్డినేటర్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పథకాలపై పారిశుధ్య కార్మికులు అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, పిఎమ్ సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ఈ-శ్రమ్, పోస్టల్ భీమాతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్మికశాఖ అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబానికి చేదోడుగా ఉండాలని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రదీప్, శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, ఎఈ కోటేశ్వరరావు, హెల్త్ ఇన్స్పెక్టర్ చిన్నకేశవులు,శానిటరీ సెక్రటరీలు రమణారెడ్డి, పవన్, రాజశేఖర్, మాల కొండయ్య ప్రసాద్ రెడ్డి నాగలక్ష్మి, మెప్మా సి.ఎమ్.ఎమ్ రఘు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, పురపాలక సంఘం సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సమాచార హక్కుపై అవగాహన



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం వ్యవసాయ శాఖ అధికారి కె.రమేష్ బాబు ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై మండల స్థాయి అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి హాజరైన ఎంఈఓ ఎం.వీ.ఆర్.ఆంజనేయులు మాట్లాడు తూ ప్రజలు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ప్రతి ఒక్క పౌరునికి ప్రభుత్వ కార్యాలయాలలో జరిగిన, జరుగుతున్న విషయాల గురించి తెలుసుకునే హక్కు ఉందని, గతంలో ప్రభుత్వ కార్యాలయాలలో జరిగిన పనులు బయటకు తెలిసేవి కావని అన్నారు. ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని 2005లో ప్రవేశ పెట్టి ప్రజలకు సమాచారం తెలుసుకునే ఆవకాశంకల్పించారని ఈ చట్టం ఆధారంగా ప్రభుత్వ కార్యాలయాలలో జరుగుతున్న. జరిగిన విషయాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఏదైనా కార్యాలయంలో అవక తవకలు జరిగినా ఆ విషయం సమాచార హక్కు చట్టం ద్వారా బయటకు వస్తుందని ఈ చట్టం వలన అవినీతి పరులైన అధికారులు అవినీతికి పాల్పడకుండా అడ్డుకునే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు ఈ సమాచార హక్కు చట్టాన్ని దేశ సంక్షేమంకోసం ఉపయోగించాలని ఆయన కోరారు. మండల వ్యవసాయ అధికారి కె.రమేష్ బాబు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి అందరూ అవగాహన కలిగి ఉండాలి అని తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎఇఓ శేషయ్య వీ.ఏ.ఏలు రైతులు, పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## నూతన యస్ఐ సుమన్ కలిసిన టీడీపీ నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్థానిక పోలీసుస్టేషన్ యస్ఐగా గురువారం భాద్యతలు చేపట్టిన సందర్భంగా పలు వురు మండలానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు కలిసి శాలువాలతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. యస్ఐను కలిసి నవారిలో మాజీ ఎంపిపి తోడేటి పెదఅల్లూరయ్య, మన్నేపల్లి చిన్ని, భైరవకోన మాజీచైర్మన్ గుంటిమడుగు వెంకటరామరాజు, టీడీపీ యస్సిసెల్ కార్యదర్శి దాసరి మల్లికార్జున, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, దరిశి ఆదినారాయణ, పలువురు ఉన్నారు.

## కొర్రప్రోలులో ఫీవర్ సర్వే



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గూడెంలో ఫీవర్ సర్వే నిర్వహించి, రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, సూపర్వైజర్ ఇశ్రాయేలు, రాఘవేంద్రరావు, ఏ.ఎన్.ఎం లక్ష్మి దేవి, ఆశ పాల్గొన్నారు.

## వరద ప్రాంత విద్యార్థులకు ఐలవరం ఉపాధ్యాయుడు చేయూత



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెసర్లంక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్లో ఉపాధ్యాయులు పచ్చారు హరికృష్ణ రూ 20వేల విలువ కలిగిన దుస్తులు,తదితర వస్తువులను అందించారని ఐలవరం ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహనరావు తెలిపారు.గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెసర్లంక, గ్రామాలలోని మండల పరి షత్ ప్రాథమిక పాఠశాల యందు గల 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న 66 మంది విద్యార్థులకు దుప్పట్లు,నోట్ పుస్తకాలు, స్టేషనరీ అందించడమైన దన్నారు. ముంపు గ్రామా లకు చెందిన ఈ పాఠశాల విద్యార్థులకు సహకారం అందించడం ఉపాధ్యాయునిగా పచ్చారు హరికృష్ణ అభినందనీ యమని హెచ్ ఏం అన్నారు.హరికృష్ణ కేవలం విద్యార్థులకు విద్యను బోధించడమే కాక ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనటం ఆనందకరమని, మిగిలిన వారికి ఆదర్శ రాయమని కొనియాడారు. అనంతరం పెసర్లంక ప్రైమరీ పాఠశాలలో నోట్ బుక్స్ పెన్సన్లు తదితర సామాన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పెసర్లంక పాఠశాల ప్రధానోపాధ్యా యులు భాషా, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.